నవతెలంగాణ
1
మెదక్
సోమవారం | 29 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న వెంకటరామిరెడ్డి

నవతెలంగాణ-వర్గల్



మండలంలోని మజీద్ పల్లి గ్రామంలో పెద్దతల్లి దేవాలయంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అధితిధిగా మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామి రెడ్డి, మరియు మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, కొట్టాల యాదగిరి ముదిరాజ్, హాజరై అమ్మవారిని దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడ ుతూ.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు దేవస్థానాలు, గుళ్ళు వైభవంగా అభివృద్ధి చెందాయని అన్నా రు. ఈ కార్యక్రమంలో మజీద్‌పల్లిముదిరాజ్ సంఘ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేసిన హరీశ్ రావు

నవతెలంగాణ-సిద్దిపేట



సంకల్పం నెరవేరాలని, కార్యం సిద్ధించాలని, హనుమాన్ అనుగ్రహం అందరికి ఉండాలని మాజీ మంత్రి, ఎంఎల్ఏ హరీశ్‌రావు అన్నారు. ఆదివారం హరీశ్ రావు పట్టణం లోని టీచర్స్‌కాలనీలో నూతనంగా ప్రతిష్టాన జరిగిన శ్రీ కార్యసిద్ధి వీరాంజనేయస్వామి (బాల ఆంజనేయ స్వామి) ఆలయంలో స్వామి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ఆలయకమిటి సభ్యులు పాల్గొన్నారు.

మే 2 వరకు సప్లిమెంటరీ ఫీజు గడువు

నవతెలంగాణ-సిద్దిపేట

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్ష ఫీజు మే 2లోగా చెల్లించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఆర్. సూర్యప్రకాష్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష ఫీజు చెల్లించడానికి మే 2 వరకు అవకాశం ఉందన్నారు. చివరి వారంలో పరీక్షలు ఉన్నందున, సప్లిమెంటరీ పరీక్ష ఫీజు చెల్లించడానికి గడువును పొడిగించే అవకాశం ఉండబోదన్నారు. విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఈ విషయాన్ని గమనించి పరీక్ష ఫీజు చెల్లించాలని సూచించారు. పరీక్ష ఫెయిల్ అయిన విద్యార్థుల కళాశాల ప్రిన్సిపాల్స్, సంబంధిత సబ్జెక్టుల లెక్చరర్లు ఆయా విద్యార్థులకు సమాచారమిచ్చి, పరీక్ష ఫీజు చెల్లించేలా చూడాలని సూచించారు.

ఇంటినుంచి బయటికి వెళ్లిన బాలుడి అదృశ్యం

నవతెలంగాణ-సంగారెడ్డి



ఇంటి నుంచి బయటికి వెళ్లిన ఓ బాలుడు అదృశ్యమయ్యాడు. ఈ ఘటన సంగారెడ్డిలో ఆదివారం జరిగింది. పట్టణ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం..సంగారెడ్డి పట్టణం వీరభద్రనగర్‌కు చెందిన కమల్చంద్(15) 9వ తరగతి చదువుకున్నాడు. ఆదివారం మధ్యాహ్నం 1.30గంటలకు ఇంట్లో నుంచి అతడు తిరిగి ఇంటికి రాలేదు. దాంతో బాలుడి మేనత్త ఏర్పుల యాదమ్మ తమ ఇంటి చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా.. ఆచూకీ లభ్యం కాలేదు. దాంతో ఆమె పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాలుడు ఇంట్లో నుంచి బయటికి వెళ్లినప్పుడు బ్లూ కలర్ షర్ట్, షాట్ ధరించి, చేతిలో ఒక బట్టల కవర్ పట్టుకొని ఉన్నట్టు పోలీసులు తెలిపారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థికి అభినందనలు



నవతెలంగాణ-మిరుదొడ్డి

ఇంటర్మీడియట్ లో ఉత్తమ మార్కులు సాధించిన సంతోష్ కుమార్‌ను అల్వాల గ్రామస్తులు అభినందించారు. ఇంటర్ లో1000కి 988 మార్కులు సాధించారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల్ అల్వాల్ కు చెందిన సుజాత అమర్ కుమారుడు హైదరాబాద్ లో ని ఆవిష్కార్ జూనియర్ కాలేజీ బాచుపల్లి లో ఉత్తమ మార్కులు సాధించాడు. తెలంగాణ రాష్టం లో మంచి మార్కులు సాధించిన సంతోష్ కుమార్ ను ఆల్వాల్ గ్రామస్తులు అభినదించారు. విద్యార్థులు ఉన్నత చదువు చదివి ఉన్నత శిఖరానికి ఎదగాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మచిగా చదివి ఉన్నత మార్కులు సాధించాలని సూచించారు. అనంతరం సంతోష్ కుమార్ ను వారి తల్లిదండ్రులను గ్రామస్తులు అభినందించారు.



ఉత్తమ ప్రతిభ కనబరిచిన శైలజకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-జగదేవపుర్

జగదేవపూర్ మండలం పరిధిలోని దౌలపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి ప్రభాకర్ కుమార్తె శైలజ (19) తలిదండ్రుల సహకారంతో గజ్వేల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసింది. ఎం.పీ.సీ లో 989 ఉత్తమ మార్కులు సాధించింది. విషయం తెలుసుకున్న చిలుకూరి మహేందర్ రెడ్డి శైలజని అభినందించి ఇంటర్మీడియట్ లో అద్భుతమైన ప్రతిభను కనబరిచినందుకు ఘనంగా శాలువతో సన్మానించారు. అనంతరం ప్రోత్సాహకం కోసం 5000 రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల చదువుతు ఇంటర్మీడియట్లో 989 మార్కులు సాధించడం దౌలపూర్ గ్రామానికే గర్వకారణం అన్నారు. ఆయన వెంట గొల్ల నరసింహులు, కష్ణ, గణేష్ సత్తయ్య తదితరులు వున్నారు.



హనుమాన్ దేవాలయ కమాన్ నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణ కేంద్రంలోని లింగంగడిపేట్ హనుమాన్ దేవాలయం కమాన్ నిర్మాణానికి ఆదివారం మున్సిపల్ చైర్మన్ రాజమౌళి చేతుల భూమి పూజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమాన్ నిర్మాణ దాతలకు, హనుమాన్ భక్త బృందం సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురిహితులు నందు పంతులు ,మురళి మోహన్ శర్మ నవీన్ పం తులు, విజయ్ పంతులు, కౌన్సిలర్ కూరాకుల శ్రీనివాస్, నాయకులు కొమురవెల్లి శంకరయ్య . శ్రీను, విజయ్, దుబ్బకుంట లచ్చలు , కైలాస శ్రీనివాస్, గుడాల దామోదర్, గంగిశెట్టి ప్రవీణ్, ప్రభాకర్, బేజుగామ రాము, తదితరులు పాల్గొన్నారు.



పదవి పొంది పార్టీపై ఆరోపణ చేయడం సరికాదు

నవతెలంగాణ-మిరుదొడ్డి

కొంతమంది రాజకీయ పలుకుబడి కోసం పార్టీలో ఉంటూ పార్టీపై అనవసరంగా ఆరోపణలు చేయడం, మాటలు మాట్లాడడం సరికాదని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, జిల్లా నాయకులు లింగం అన్నారు. ఆదివారం మిరుదొడ్డి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకం పేద బడుగు బలహీన వర్గాలకు ఎంతగానో దోహద పడుతుందని అన్నారు. రాజకీయంగా బీఆర్ఎస్ పార్టీ పేరుతో గెలుపొంది నేడు పార్టీ పరువు తీయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల పురం అధ్యక్షుడు తుమ్మల బాలరాజు నంట బాపురెడ్డి కమలాకర్ రెడ్డి సల్లూరి మల్లేశం బైరయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగాల హోరు.. ప్రచారాల జోరు

పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఎండల ఉక్కపోతను మించి రాజకీయ నాయకుల ప్రసంగాల ధాటి ఉంటుంది. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు ప్రచారంలో దూసుకుపోతున్నారు. త్రిముఖ పోటీలో నెగ్గుకురావడం కోసం ప్రచార స్పీడ్‌ను పెంచారు. మూడు పార్టీల అభ్యర్థులతో పాటు ఆయా పార్టీలు ముఖ్య నాయకులు ప్రచార కార్యక్రమాల్లో బీజీ అయ్యారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డిని గెలిపించే బాధ్యతను మాజీ మంత్రి హరీశ్‌రావు తన బుజాలపైన వేసుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం ఇంచార్జీ మంత్రి కొండ సురేఖ తెగ తిరుగు తున్నారు. బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు తరపున కేంద్ర నాయకుత్వం ప్రచారానికి వస్తుంది. రోజువారిగా ప్రచార షెడ్యూల్‌ను ఖరారు చేసుకున్న మూడు పార్టీల అభ్యర్థులు అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా మండలాల్లో పర్యటిస్తున్నారు. మఖ్యమైన కూడళ్లల్లో కార్నర్ సభలు పెట్టి ప్రసంగాలను దంచేస్తున్నారు. మూడు పార్టీల నాయకులు సైతం మాటల ధాటిని పెంచారు. సవాళ్లు ప్రతిసవాళ్లు విసురుకుంటున్నారు. వ్యక్తిగత విమర్శలకు కూడా దిగుతున్నారు.

- మెదక్ నియోజవర్గంలో వేడెక్కిన రాజకీయం
- వ్యక్తిగత దూషణలు...రాజకీయ విమర్శలు
- బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి తరపున హరీశ్‌రావు
- కాంగ్రెస్ నీలం మధు గెలుపు కోసం కొండా సురేఖ
- బీజేపీ రఘునందన్‌రావు కోసం కేంద్ర నాయకులు
- ర్యాలీలు, కార్నర్ సభలకు భారీగా వస్తున్న జనం
- త్రిముఖ పోటీలో నెగ్గేదెవరో..!


నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

వ్యూహాత్మకంగా హరీశ్‌రావు ప్రచారం

మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు గట్టి పునాధి ఉంది. ఊరూరా పార్టీ ప్రజాప్రతినిధులు, క్యాడరు ంది. ఆరు నియోజకవర్గాల్లో ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ఓట్లను పరిశీలిస్తే కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్‌కు రెండు లక్షల ఓట్లు అధికంగా వచ్చిన పరిస్థితి కూడా ఉంది. అయితే రాష్ట్రంలో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్‌కు ఎంపీ ఎన్నికలు పెద్ద సవాల్‌గా మారాయి. అన్ని విధాలా పై చేయిగా ఉన్న మెదక్ ఎంపీ సీటును ఖచ్చితంగా గెల్చుకోవాలన్న వ్యూహంతో హరీశ్‌రావు పావులు కదుపుతున్నారు. అంతా తానై ఎన్నికల ప్రచార పర్వాన్ని సాగిస్తున్నారు. సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, నర్సాపూర్, మెదక్, సంగారెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గాల్లో స్థానిక పార్టీ ఎమ్మెల్యేలను సమన్వయ పరుస్తున్నారు. పార్టీ క్యాడర్ చేజారకుండా చూస్తున్నారు. కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలపై గురి పెట్టారు. ఆరు గ్యారంటీలను ఆగస్టు 15 లోపు అమలు చేసినట్టైతే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామ చేస్తానని, ఉప ఎన్నికల్లో పోటీ కూడా చేయబోనంటూ శపథం చేశారు. లేదంటే హామీలు అమలు చేయకపోతే సీఎం రేవంత్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలంటూ సవాల్ విసిరారు. అంతటితో ఆగకుండా గన్‌పార్క్ వద్దకు తన రాజీనామ లేఖను తీసుకెళ్లి విసిరన సవాల్‌పై మరింత గట్టిగా గళం వినిపించారు. హరీశ్‌రావు సవాల్ కాంగ్రెస్ శ్రేణుల్ని ఆయోమయంలోకి నెట్టాయనే చెప్పాలి. ఆగస్టు 15 లోపు రూ.2 లక్షల రుణమాఫీకి సరిపడ డబ్బులు ఖజానాలో లేవన్న విషయాలు తెల్చిన విశ్లేషకులు సైతం రాజీనామ అస్త్రంపై స్పందించేలా చేశారు. హరీశ్‌రావు సీఎం రేవంత్‌రెడ్డికి విసిరిన సవాల్‌ను బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి సైతం విసిరారు. కార్నర్ సభలు, ర్యాలీలు నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రచార సభలకు జనం భారీ ఎత్తున హాజరువుతుండడంతో బీఆర్ఎస్‌లో జోష్ కనిపిస్తుంది. వెంకట్రామ్‌రెడ్డి సైతం ట్రస్‌పెట్టి సేవ చేస్తానంటూ ప్రజాధరణ పొందేందుకు ప్రయత్నిస్తున్నారు.

నీలం మధు రోడ్ షోలు, కార్నర్ సభలకు భారీ జనం

కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ఎన్నికల ప్రచారంలో





చేస్తున్న రోడ్‌షోలు, కార్నర్ సభలకు భారీగా కాంగ్రెస్ శ్రేణులు హాజరవుతున్నారు. నర్సాపూర్, దుబ్బాక, సిద్దిపేట, గజ్వేల్, పటాన్‌చెరు ప్రాంతాల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి భారీ స్పందన రావడంతో జోష్ పెంచారు. మంత్రి కొండా సురేఖ కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని సమన్వయం చేస్తూ గెలుపు పావులు కదుపుతున్నారు. మైనంపల్లి హనుమంతారావు సైతం సిద్దిపేట జిల్లాపై ఫోకస్ పెట్టి ఓట్లు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. నీలం మధు ఎన్నికల ప్రచార సభల్లో ప్రసంగిస్తూ బీసీ బిడ్డగా ఫోకస్ అవుతున్నారు. కాంగ్రెస్ శ్రేణుల్లో ఆరు గ్యారంటీల అమలు జోష్ ఉంది. ఉమ్మడి మెదక్ జిల్లాల్లో సీఎం రేవంత్ రెడ్డి వారంలో రెండు సభలకు హాజరయ్యారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్‌కు బలమైన క్యాడర్ ఉంది. నీలం మధు అభిమానులు, సన్నిహితులు సైతం ఏడు నియోజకవర్గాల్లో ఉన్నారు. దీంతో ఆయన పర్యటనకు వెళ్తే కాంగ్రెస్ కండువాల అలజడి మాములుగా ఉండట్లేదు. పటాన్‌చెరులో భారీ మెజార్టీ సాధించేందుకు అనేక రూపాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆదివారం అమీన్‌పూర్, పటాన్‌చెరు, గుమ్మడిదల ప్రాంతాల్లో నిర్వహించిన బైక్ ర్యాలీలు, రోడ్‌షోలు, కార్నర్ సభలు సక్సస్ అయ్యాయి. ఆరు గ్యారంటీల్ని అమలు చేసిన పార్టీకి ఓట్లేయాలంటూ ఆ పార్టీ నేతలు చేస్తున్న విజ్ఞప్తులకు జనం నుంచి సానుకూతల కనిపిస్తుండడంతో గెలుపుపై నమ్మకం ఏర్పడుతుందని కాంగ్రెస్ నాయకులు అభిప్రాయపడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు సాధించకపోవడానికి గల కారణాల్ని గుర్తించిన కాంగ్రెస్ నాయకులు పార్లమెంట్ ఎన్నికల్లో ఆ తప్పిదాలు జరగకుండా జాగ్రతపడుతున్నారు. అందుకే ప్రచారంలో జోష్ కనిపిస్తుంది.

బీజేపీ ప్రచారంలో అమిషా..

బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు ప్రచారానికి ఆ పార్టీ కేంద్ర నాయకత్వం వస్తుంది. నామినేషన్ కార్యక్రమానికి గోవా సీఎం వచ్చారు. ఇటీవల సిద్దిపేటలో జరిపిన ఎన్నికల ప్రచార సభకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా హాజరయ్యారు. దుబ్బాక, గజ్వేల్, మెదక్, సిద్దిపేట, నర్సాపూర్‌లో రోడ్‌షోలు, కార్నర్ సభలు జరుపుతున్నారు. అభ్యర్థి రఘునందన్‌రావు బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డిపై వ్యక్తిగతంగా విమర్శలు చేస్తూ పై చేయి సాధించాలని చూస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డిపై సైతం విమర్శలు చేశారు. రాజ్యాంగ సవరణ గురించి రేవంత్‌రెడ్డికి అవగహన లేదని,చదువుకుంటే రాజ్యాంగం, సవరణలు, రద్దు వంటి అంశాల గురించి తెలిసేదంటూ పేలన చేశారు. హరీశ్‌రావుపై సైతం వ్యక్తిగతంగా విమర్శ లు చేస్తూ బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండింటినీ కార్నర్ చేస్తున్నారు.

అమీన్పూర్‌లో నీలం మధు విస్తృత ప్రచారం

- రోడ్డు షోకు అనూహ్య స్పందన
- కార్నర్ మీటింగ్‌కు హాజరైన మంత్రి కొండా సురేఖ, పీసీసీ జనరల్ సెక్రటరీ అద్దంకి దయాకర్, డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి

నవతెలంగాణ-అమీన్‌పూర్



మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ప్రచార హెూరుతో ఆదివారం పటాన్చెరు నియోజకవర్గం దద్దరిల్లిపోయింది. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అమీన్పూర్ మండలం బీరంగూడ కమాన్ వద్ద నుంచి కిష్టారెడ్డి పెట్ వరకు మూడు కిలోమీటర్ల మేర పార్టీ శ్రేణులతో భారీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి, మైనార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ కొండా సురేఖ, పీసీసీ జనరల్ సెక్రెటరీ అద్దంకి దయాకర్, ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డిలకు నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఘన స్వాగతం పలికారు. ప్రచార పర్వంలో పాల్గొన్న ముఖ్య నాయకులకు బీరంగూడ సెంటర్లో గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ, ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ రోడ్ షో నిర్వహించి ప్రజలకు అభివాదం చేస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. రోడ్ షోలో దారి పొడవున మహిళలు బోనాలతో అలరించారు. ప్రజలకు అభివాదం చేస్తూ కొండా సురేఖ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి ఓట్లు వేయాలని సూచించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి, భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ చైర్మెన్ సుధాకర్ యాదవ్, అమీన్పూర్ మున్సిపాల్టీ పార్టీ పట్టణ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, కౌన్సిలర్లు లావణ్య, మున్నాభాయ్, రవీందర్, యూసుఫ్, కమలాకర్, చదువు మల్లేష్, కొల్లూర్ మల్లేష్, అమీన్పూర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్నర్ మీటింగ్లో పాల్గొన్న అద్దంకి దయాకర్

మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఎన్నికల ప్రచార పర్వంలో భాగంగా బీరంగూడ గుట్ట కార్నర్ మీటింగ్లో రాష్ట్ర నాయకులు అద్దంకి దయాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బీజేపీకి తొత్తుగా మారిన కేసీఆర్ కారును వదిలిపెట్టి బస్సు యాత్ర చేస్తున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్, బీజేపీలు రెండు ఒకటేనన్నారు. దేశానికి రాహుల్ ప్రధాని కావాలంటే బలహీనవర్గాల బిడ్డ నీల మధు ముదిరాజ్ భారీ మెజారిటీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

మీ బిడ్డగా ఆశీర్వదించండి : నీలం మధు

మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను మీ కుటుంబంలోని బిడ్డగా ఆశీస్సులు అందించాలని మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ప్రజలను కోరారు. బీరంగూడ గుట్ట కార్నర్ మీటింగ్ ప్రచారంలో ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.. తాను గెలిచాక పటాన్చెరువు నియోజకవర్గం అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తాన న్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన లో ఐదు గ్యారంటీలు అమలవుతున్నాయన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట నెరవేరుస్తుందన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ పాలకులు పేదలకు ఏమాత్రం న్యాయం చేయలేదన్నారు. అర్హులను విస్మరించి చిత్తశుద్ధి లేని పార్టీగా మిగిలింది అన్నారు. తనను గెలిపిస్తే ఎంపీ నిధుల తో పాటు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిధులు తీసుకొచ్చి నియోజ కవర్గ సమస్యల పరిష్కారానికి వసతులకు కృషి చేస్తానన్నారు.



వెంకట్రామిరెడ్డికి ముదిరాజుల మద్దతు

నవతెలంగాణ-కొండపాక

మెదక్ పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి కొండపాక మండల ముదిరాజ్ సంఘం పూర్తి మద్దతు ప్రకటించింది. ఆదివారం మండలంలోని మర్పడగలో కొండపాక ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జిర్ర రాజు అధ్యక్షతన సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అభ్యర్థికి పూర్తి మద్దతునిస్తూ ప్రకటన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ మహాసభ కొట్టాల యాదగిరి పాల్గొని మాట్లాడారు. ముదిరాజులకు బిఆర్ఎస్ పార్టీ సముచిత స్థానం ఇచ్చిందని పేర్కొన్నాడు. వెంకటరామారెడ్డి గెలుపుకు అందరం కలిసికట్టుగా కషి చేయాలని కోరాడు. ఎంపీగా ఆయన గెలిచిన తర్వాత 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేసి సామాజిక సేవా కార్యక్రమాలు పేదల అభ్యున్నతికి ఆయన కషి చేస్తాడని తెలిపాడు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-వర్గల్

మండలంలోని మీనాజీపేట్ గ్రామంలో ఆదివారం రోజున బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు పార్టీ కరపత్రాలను పంచుతూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వేలూరి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో మెదక్ స్థానం బీఆర్ఎస్ గెలవడం ఖాయం అని అన్నారు. ఈ ప్రచారంలో జెడ్పిటిసి బలమల్లు యాదవ్, మండల ఉప అధ్యక్షులు గణేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శివరాములు గౌడ్, రమేష్ గౌడ్, జానీ, కుమార్ యాదవ్, పెంటగౌడ్, సురేష్, జాలిగామ వెంకటేష్ గౌడ్, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మా అభ్యర్థే గెలుస్తాడు..



నవతెలంగాణ-సిద్దిపేట

లోకసభకు జరుగుతున్న ఎన్నికలలో తమ అభ్యర్థి గెలుస్తాడంటూ ప్రధాన పార్టీలు ధీమాను వ్యక్తం చేస్తూ ప్రచారాన్ని సాగిస్తున్నారు. మే 13న జరగనున్న ఎన్నికల కోసం ప్రధాన పార్టీల జాతీయ, రాష్ట్ర ప్రతినిధులు జిల్లాలో ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఈ లోకసభ ఎన్నికల కోసం 53 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు. ప్రధానంగా బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీల మధ్యనే పోటీ ఉంటుంది. బిఆర్ఎస్ నుండి మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి బరిలో నిలవగా, కాంగ్రెస్ నుంచి సర్పంచ్, సామాజిక సేవకులు నీలం మధు పోటీలో ఉన్నారు. బిజెపి నుండి దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు నామినేషన్ దాఖలు చేశారు. ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం గత 20 రోజులుగా జాతీయ, రాష్ట్ర నాయకత్వం ప్రచారాన్ని కొనసాగిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటు న్నారు. అంతేకాకుండా వీలైనంతగా ఇతర పార్టీలకు చెందిన వారిని తమ పార్టీల్లో చేర్చుకుంటూ పార్టీ, అభ్యర్థి బలాన్ని పెంచడానికి ప్రయత్నిస్తున్నారు. ఫలితం ఎలా ఉన్నప్పటికీ ప్రచారం మాత్రం హెూరాహెూరీగా సాగుతుందని చెప్పవచ్చు.

జాతీయ, రాష్ట్ర నాయకుల ప్రచారం..

ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం జాతీయ, రాష్ట్ర నాయకత్వం ప్రజలలో చరిష్మ ఉన్న నాయకులను పంపిస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తూ ప్రజలను ఆకట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు కోసం ఈ మధ్యనే కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా సిద్దిపేటలో ప్రచారాన్ని కొనసాగించారు. త్వరలో నే ప్రధాని నరేంద్ర మోడీ కూడా సభను ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తుంది. అదేవిధంగా కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ బాధ్యతలను తీసుకొని ప్రచారాన్ని సాగిస్తున్నారు. మైనంపల్లి హనుమంతరావు కూడా నీలం మధుకు మద్దతుగా ప్రచారాన్ని సాగిస్తున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి గెలుపు కోసం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు బాధ్యతలు తీసుకొని ఉమ్మడి జిల్లా మొత్తం ప్రచారాన్ని సాగిస్తున్నారు. అంతేకాకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గూడెం మహిపాల్, చింతా ప్రభాకర్ లు ప్రచారాన్ని సాగిస్తున్నారు. అంతేకాకుండా అభ్యర్థులు కూడా తమ గెలుపు కోసం ర్యాలీలు, సమావేశాలు, కార్నర్ మీటింగ్ లు నిర్వహిస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి తీవ్ర ఎండలో సైతం నియోజకవర్గాలను చుట్టి వస్తున్నారు. ప్రచారం ఎలా ఉన్నప్పటికీ మే 13న జరగనున్న పోలింగ్ రోజున ఓటర్లు ఏ పార్టీకి ఓటు వేస్తారో, జూన్ 4న ఫలితం వెలువడి వరకు ఏ అభ్యర్థి గెలుస్తాడో తెలుసుకోవడానికి వేచి చూడాల్సిందే.

హెూరాహెూరీగా పార్టీ నాయకుల ప్రచారం
అభ్యర్థులకు అండగా నిలుస్తున్న పార్టీల ప్రతినిధులు

కాంగ్రెస్ మాయ మాటలు నమ్మొద్దు

- నీళ్లు, కరెంట్ ఉన్నా ఇవ్వలేని దుస్థితి
- వ్యవస్థ ను ముందుకు తీసుకెళ్లడంలో ప్రభుత్వం విఫలం
- ఎమ్మెల్యేగూడెం మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-అమీన్‌పూర్

నీళ్లు ఉన్నా ఇవ్వలేని దుస్థితి, కరెంట్ ఉన్నా.. సరఫరా చేయలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని, సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ లోకసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సాయంత్రం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శ్రీ బాలాజీ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన.. అమీన్పూర్ మున్సిపల్ మరియు అమీన్పూర్ మండలం మెదక్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమా వేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరువు కాటకాలతో తల్లడిల్లిన తెలంగాణలో గోదావరి జలాలు పారించి తాగు, సాగు నీటి గోస తీర్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. నిత్యం ట్యాంకర్లతో తీవ్ర నీటి ఇబ్బందులు ఎదుర్కొనే అమీ న్పూర్ మున్సిపాల్టీలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని అందించడి జరిగిందని తెలిపారు. అమలుకు సాధ్యం కానీ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ.. గత నాలుగు మాసాలలో వాటి అమలులో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. గ్రామస్థాయి నుండి ప్రజల్లో ప్రభు త్వంపై వ్యతిరేకత ప్రారంభమైందని తెలిపారు. రాబోయే 12 రోజుల పాటు ప్రతి కార్యకర్త, నాయకుడు గడప గడపకు తిరిగి బి ఆర్ ఎస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేయాలని కోరారు. ప్రజల నుండి బి ఆర్ ఎస్ పార్టీకి అనూహ్య స్పందన లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో



అమీన్పూర్ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, ఎంపీపీ దేవానంద్, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగా రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షులు బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కాటా రాజు గౌడ్, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



కృష్ణ ఆలయంలో గోటి తలంబ్రాలు

నవతెలంగాణ-గజ్వేల్

మొదటి సారిగా గోటి తలంబ్రాలు సీతారాముల, పార్వతిపరమేశ్వరుల కళ్యాణానికి అందిస్తూ గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ ఆదివారం కృష్ణాలయంలోని గోటి తలంబ్రాల కార్యక్రమం నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ భద్రాచల సీతారాములకు గోటి తలంబ్రాలు మాత్రమే ఉపయోగిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కష్టాలయం అధ్యక్షులు యెలగందుల రాంచంద్రం, ఉప్పల వెంకటేశం, అత్తెల్లి లక్ష్మయ్య, దార రాంచంద్రం, భక్తబృందం పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సంగారెడ్డి
సోమవారం | 29 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

అంతారంలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా

నవతెలంగాణ-మునిపల్లి



మండలంలోని అంతారం గ్రామంలో గల ఎస్సీ కాలనీలో నెలకొన్న తీవ్రమైన నీటి ఎద్దడి గురించి నవతెలంగాణ దినపత్రిలో ఆదివారం ప్రచురితైమన కథనానికి అధికారులు స్పందించారు. యుద్ధ ప్రాతిపదికన నీటి సరఫరా చర్యలు చేపట్టారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ ప్రత్యేకాధికారిణి మండల తహసీల్దార్ తెల్మోనిలు ఎస్సీ కాలనీకి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశారు.

శాస్త్రవేత్తను సన్మానించిన ఎమ్మెల్యే మాణిక్ రావు

నవతెలంగాణ-ఝరాసంగం



మండలంలోని కంబాలపల్లి గ్రామానికి చెందిన శ్రీశైలం.. ఇటీవల విడుదలైన ఏఎస్ఆర్‌బీ పరీక్షలో వ్యవసాయ శాస్త్రవేత్తగా ఎన్నికయ్యాడు. ఈ నేపథ్యంలో జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్ ఆదివారం మండల కేంద్రం లోని వీరభద్ర ఫర్టిలైజర్ దుకాణంలో బీఆర్ఎస్ యువ నాయకులు విజయ్ కుమార్ పాటిల్ ఆధ్వర్యంలో శ్రీశైలంను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. అంతకుముందు ఝరా సంగం, జీర్లపల్లి గ్రామాలలోని శుభకార్యాలలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం , మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్, మాజీ ఆలయ చైర్మన్ నర్సింహా గౌడ్, మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు జగదీష్,నాయకులు మాణిక్ యాదవ్, కిషన్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పూరీ జగన్నాథ్ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని పూరి జగన్నాథ్ మందిరంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్‌రెడ్డి, బొల్లారం బీఆర్ఎస్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాది రెడ్డి, మునిసిపల్ కౌన్సిల్లర్లు జైపాల్ రెడ్డి, వేణుపాల్ రెడ్డి, బీరప్ప, రత్నం, సాయి కిరణ్, శ్రీకాంత్, విట్టల్, నబి, ,కాలనీ వాసులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సదాశివపేటలో వాహనాల తనిఖీ

నవతెలంగాణ-సదాశివపేట

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సదాశివపేటలోని మోమిన్‌పేట రోడ్‌లో పట్టణ సీఐ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం వాహనాల తనిఖీ నిర్వ హించారు. ప్రతీ వాహనాన్ని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎన్నికల కోడ్ అమలలో ఉన్నందున రూ.50వేలకు మించి నగదు ఉంటే సీజ్ చేస్తామని సీఐ తెలిపారు. నగదు వెంట సంబంధిత పత్రాలు తప్పకుండా ఉండాలని సూచించారు.



నీలం మధు ముదిరాజ్‌కు సత్కారం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌ను సత్కారించారు. ఈ సందర్భంగా బొల్లారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ అంబేద్కర్ చిత్ర పటాన్ని బహూకరించి ఘనంగా సన్మానించారు. అనంతరం కాటా శ్రీనివాస్ గౌడ్, చంద్రారెడ్డి, అనిల్ కుమార్ రెడ్డిలను శాలువాతో ఘనంగా సన్మానించారు.



నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొన్న మాజీ జెడ్పీటీసీ

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీకి చెందిన ఓ దినపత్రిక పాత్రికేయులు ఉత్తూర్ వార్ చంద్రశేఖర్, జ్యోతి దంపతుల కుమార్తెలు శ్రీహాస,శ్రీహిత ల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో మాజీ జెడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి, అన్ని పార్టీల నాయకులు, కౌన్సిలర్లు, బంధుమిత్రులు, గ్రామ పెద్దలు హాజరై చిన్నారులను దీవించారు.

తొట్టెల నామకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఉపసర్పంచ్

నవతెలంగాణ-కల్హేర్



మండలంలోని మీర్ఖాన్‌పేట గ్రామానికి చెందిన డాక్టర్ ప్రవీణ్ కుమార్ కూతురు తొట్టెల నామకరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్య క్రమానికి గ్రామ ఉపసర్పం చ్ రాజు, రిపోర్టర్ ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు కుద్దూస్ పటేల్, ముప్పిడి శేఖర్, ప్రదీప్, ఎన్.యోహాన్, కుమ్మరి పాండు హాజరై చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి ప్రవీ ణ్, కోరుడు మోహన్, చక్కని, మిల్కీ, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్ శిక్షణా తరగతులు



నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల మండల కేంద్రంలోని వివేకానంద గ్లోబల్ పాఠశాలలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘం (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో రెండ్రోజుల శిక్షణా తరగతులు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో యోగ, నియుద్ధ(కరాటే), కర్ర సాము' దేశభక్తి నిర్మాణం చేయడం మరియు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు గురించి శిక్షణ ఇవ్వనున్నట్లు శిక్షకులు తెలిపారు. 11 గ్రామాల నుంచి 60 మంది శిక్షార్థులు శిక్షణ పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వర్గ పాలక్ మందముల కృష్ణ, వర్గ కార్యవాహ పట్లోళ్ల వినోద్ రెడ్డి, ఖండ కార్యవాహ మేకల శ్రీకాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈవీఎంల పనితీరుపై అవగాహన ఉండాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-సంగారెడ్డి



ఈవీఎంల పనితీరుపై ఏఆర్వోలు, నోడల్ అధికారులు, తహసీల్దార్లు, సెక్టోరియల్ అధికారులకు మాస్టర్ ట్రైనర్లకు కనీస అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.పోతిరెడ్డిపల్లి చౌరస్తా సమీపంలోని పీఎస్ఆర్ గార్డెన్లో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని, సంగారెడ్డి , కామారెడ్డి జిల్లాల ఏఆరోవ్లు తాసిల్దార్ లో నోడల్ అధికారులు సెక్టోరియల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లులకు ఈవీఎంల కమిషనింగ్ పై ఆదివారం ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ఈవీఎం, వీవీ ప్యాట్‌లో తరచూ వచ్చే సమస్యలు.. వాటిని ఎలా పరిష్కరించాలన్న అంశాలపై నిపుణులు ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పనితీరుపై కనీస అవగాహన ఎన్నికల అధికారులు కలిగి ఉండాలన్నారు. ఈ శిక్షణలో పొందిన పరిజ్ఞానాన్ని ఎన్నికల సిబ్బందికి మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇవ్వాలన్నారు. అసెంబ్లీ నియోజక వర్గస్థాయిలో మాస్టర్ ట్రేట్యనర్లు మే నెల1,2,7 ,8 తేదీల్లో రెండు విడుతలలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. పోలింగ్ యంత్రాంగం ఈవీఎం, వీవీ ప్యాట్‌ల సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు వీలుగా అధికారులకు ఈవీఎంల పనితీరుపై తరచూ వచ్చే సమస్యలపై శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాలోని పది మంది ఏ ఆర్‌ఓలు ట్రైనింగ్ నోడల్ అధికారులు, రెండు జిల్లాల తహసీల్దారులు, 205 మంది సెక్టోరియల్ అధికారులు, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాలకు చెందిన 55 మంది మాస్టర్ ట్రైనర్లు, ఏఎల్ఎంటిలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి రామాచారి, ఆర్‌డీఓలు రాజు, పాండు, వసంత కుమారి, అశోక చక్రవర్తి, నోడల్ అధికారులు, సెక్టోరియల్ అధికారులు,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-జహీరాబాద్

తెలంగాణ రాష్ట్ర ఫిలిం డెవలప్‌మెంట్ సంస్థ కార్పొరేషన్ చైర్మెన్ యన్.గిరిధర్‌రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్దం.ఉజ్వల్‌రెడ్డి ఆధ్వర్యంలో మొగడంపల్లి మండలం మందగుబ్బడి తాండాకి చెందిన 60 మంది బీఆర్ఎస్ నాయకులు ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి నాయకులు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మొగడంపల్లి ఎంపీపీ ప్రియాంక గుండారెడ్డి, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ధనసిరి. మల్లిఖార్జున్‌రెడ్డి, సొసైటీ మాజీ చైర్మెన్ కిషన్ పవార్, జహీరాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.గోపాల్, శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోల్ల.భాస్కర్, కుతుబోద్దీన్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జహీంరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి యన్.హర్షవర్ధన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షుడు పి.నాగిరెడ్డి, జహీంరాబాద్ వైస్ ఎంపీపీ రాములు తదితరులు పాల్గొన్నారు.



గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-కోహిర్

రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన దిగ్వాల్ గ్రామ సమీపంలోని నేషనల్ హైవేపై శనివారం రాత్రి జరిగింది. ఎస్ఐ కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం.. దిగ్వాల్ గ్రామానికి చెందిన రమేష్(40) పిరమిల్ కంపెనీలో లేబర్‌గా పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి 10.50 గంటల సమయంలో దిగ్వాల్ శివారులోని సబ్‌స్టేషన్ సమీపంలో గల నేషనల్ హైవే -65 దాటుతుండగా.. జహీరాబాద్ వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దాంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అమలు కాని హామీలకు కేరాఫ్ కాంగ్రెస్..

- బీఆర్ఎస్‌కు పటాన్చెరు నుంచి రికార్డు మెజార్టీ అందిస్తాం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-రామచంద్రాపురం

అమలుకు సాధ్యం కానీ హామీలను ప్రకటించడంలో కాంగ్రెస్ పార్టీ కేరాఫ్‌గా మారిందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ మెదక్ లోక్‌సభ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా.. శనివారం రాత్రి రామచంద్రపురం డివిజన్ పరిధిలోని లక్ష్మీ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన రామచంద్రపురం, భారతీనగర్ డివిజన్ల మెదక్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి శాసనమండలి మాజీ చైర్మెన్ భూపాల్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమర్థుడు, పరిపాలన దక్షత



కలిగిన రిటైర్డ్ ఐఏఎస్, ఉమ్మడి జిల్లా పై పూర్తి అవగాహన కలిగిన వెంకట్రామిరెడ్డిని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మెదక్ అభ్యర్థిగా నిలబడడం జరిగిందని, ఇలాంటి వ్యక్తిని పార్లమెంటుకు పంపిస్తే అభివృద్ధిని సుసాధ్యం చేస్తాడని తెలిపారు. పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతీ గ్రామాన్ని అభివృద్ధికి ప్రతీకగా నిలపడంతో పాటు ప్రతి కుటుంబానికి ఆర్థిక స్వావలంబన అందించిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కిందన్నారు. ప్రజలను ఓటు హక్కు అడిగే నైతిక హక్కు కేవలం బీఆర్ఎస్‌కే ఉన్నదన్నారు.అమలకు సాధ్యం కానీ హామీలను ప్రకటించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. నేడు వాటి అమలులో మీనమేషాలు లెక్కిస్తోందన్నారు. ప్రజల నుండి వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చేందుకే గత ప్రభుత్వంలో అవినీతి జరిగిందంటూ దుష్ప్రచారం చేస్తోందని విమర్శించారు. రాబోయే 12 రోజులపాటు రెండు డివిజన్ల పరిధిలోని కార్యకర్తలందరూ గడపగడపకు వెళ్లి గత పదేళ్లలో చేసిన అభివృద్ధిని వివరించడంతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలని కోరారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి, పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, పార్టీ సర్కిల్ ప్రెసిడెంట్ పరమేష్, భారతినగర్ డివిజన్ అధ్యక్షులు పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు కుమార్‌గౌడ్, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మోసపూరిత మాటలు నమ్మకండి

- నీలం మధునే గెలిపించాలి
- డీసీసీ అధక్షురాలు నిర్మల జగ్గారెడ్డి
- ఆలోచించి ఓటేయండి : నీలం మధు
- బీఆర్ఎస్ హయాంలో అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం : మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

మెదక్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఊపందుకుంది. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో బొల్లారం మున్సిపాల్టీలోని కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు దాదాపు 2000 మంది పార్టీ కార్యకర్తలతో ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో మెదక్ డీసీసీ అధక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, పటాన్చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బొల్లారం గాంధీ సెంటర్ కార్నర్ మీటింగ్‌లో నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. ఈ దేశానికి ఇందిరా చేసిన సేవలు ఎన్నో ఉన్నాయన్నారు. ఆమె ప్రధానిగా ఉన్న సమయంలోనే మెదక్ ప్రాంతానికి ఇండస్ట్రీలు, కంపెనీలను నెలకొల్పి ఉపాధికి బాటలు వేశారన్నారు. మోసపూరిత మాటలు నమ్మకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



ఆలోచించి ఓటేయండి : నీలం మధు

పార్లమెంటు ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటేయాలని మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు సూచించారు. బీజేపీ, బీఆర్ఎస్ పాలకులిచ్చి ఏ ఒక్క హామీ ని అమలు చేయలేదన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజాపాలన కొనసాగిస్తూ అర్హులైన వారందరికీ పథకాలు అందేలా చూసిందన్నారు. అలాగే బొల్లారంలో ఎక్కువశాతం కార్మికులే ఇక్కడ నివసిస్తుంటారని, వారి సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తనును గెలిపిస్తే ఇక్కడే గ్రామ సభలు ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి బాధ్యత తీసుకుంటానన్నారు. అనంతరం బొల్లారం అంబేద్కర్ యువజన సంఘం ఎంపీ అభ్యర్థి నీలం మదును ఘనంగా సన్మానించారు.

అంతకుముందు ర్యాలీ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి మాట్లాడుతూ.. మున్సిపాల్టీ పరిధిలో గత పదేండ్ల కాలంలో ప్రజలు చాలా ఇబ్బందులకు



గురయ్యారన్నారు. ముఖ్యంగా నాటి ప్రభుత్వ పథకాలు దళిత బంధు మున్సిపల్ పరిధిలోని ఒక్కరికి కూడా దక్కలేదన్నారు. బీసీ మరియు మైనారిటీ బంద్ కేవలం ఐదుగురికి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. పింఛన్లు, కొత్త రేషన్ కార్డులు ఎక్కడ వచ్చిన దాఖలాలు లేవని విమర్శించారు. పేదలకు పక్కా ఇల్లు, 59 జీవో కింద దరఖాస్తు చేసుకున్నా కూడా రిజిస్ట్రేషన్ చేయకపోవడం నాటి ప్రభుత్వ చేతకానితనానికి సిగ్గుచేటు అన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీ, కార్యక్రమంలో జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి, కౌన్సిలర్లు సంతోష రెడ్డి, గోపాలమ్మ, చంద్రయ్య, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు నర్సింహా రెడ్డి, జిన్నారం మండల్ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో స్థానికులకు మొండిచేయి!

- నిబంధనలు పట్టించుకోని యాజమాన్యం
- అధికారులు స్పందించి.. న్యాయం చేయాలి : స్థానిక యువత

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట మండల పరిధిలో గల చాలా పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించడంలో యాజమాన్యాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిబంధనల ప్రకారం కంపెనీల్లో స్థానికులకే ఉద్యోగాల ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉన్నప్పటికీ.. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారికే ఉద్యోగాలు ఇస్తున్నారు. వారితో 12 గంటల పని చేయిస్తూ శ్రమ దోపిడి చేస్తున్నారని విమర్శిస్తున్నారు.

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని ఎల్లారం గ్రామ పరిధిలో ఉన్న సెక్యూర్ కంపెనీలో, ఆత్మకూరు వెళ్లే దారిలో గల ప్రిన్స్ పైప్ ఇలా మరికొన్ని పరిశ్రమల్లో కొద్ది ఉద్యోగాలు కూడా స్థానికులకు కేటాయించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా,.. యూపీ, బీహార్ లాంటి రాష్ట్రాల నుంచి వచ్చిన వారిని పనిలో పెట్టుకుంటున్నారన్నారు. వారితో 12 గంటల పని చేయిస్తూ.. కనీస వేతనాలు కూడా ఇవ్వడం లేదన్నారు. లాభాలకు ఆశపడి శ్రమదోపిడి చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి యువతకు ఉద్యోగాలు ఇప్పించాలని కోరుతున్నారు.

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణ తిప్పలు

- మహిళలకు ఉచిత సర్వీస్‌తో పెరిగిన రద్దీ
- డిమాండ్‌కు తగినన్ని బస్సులు లేకపోవడంతో ఇబ్బందులు
- ప్రధాన చౌరస్తాల్లోనూ ఆపట్లేదని ప్రజల ఆవేదన

నవతెలంగాణ-న్యాల్‌కల్



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో బస్సుల్లో రద్దీ పెరిగింది. రద్దీకి తగ్గట్టుగా బస్సులను పెంచకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గంటల తరబడి నిలబడుతుంటే.. ఆపకుండానే బస్సులు వెళ్లిపోతున్నాయని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఓ పక్క బస్సుల రద్దీ, మరోపక్క వేసవి తాపంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.

న్యాల్కల్ మండలంలోని చాలా ముఖ్యమైన చౌరస్తాల్లో బస్సులు ఆపట్లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ మార్గాల గుండా నిత్యం వందలాది మంది బస్సుల్లో ప్రయాణిస్తుంటారని.. అలాంటిది బస్సులు కనీసం ఆపకుండా వెళ్లడం సరికాదని మండిపడుతున్నారు. గంగ్వార్, మీర్జాపూర్(బి) గుండా నిత్యం విద్యార్థులు, ప్రయాణికులు, వ్యాపారులు ప్రయాణాలు చేస్తుంటారని.. అయితే బస్సు స్టాప్ వద్ద చేతులు ఎదురుగా పెట్టినా బస్సులు ఆపకుండా వెళ్లిపోతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. దీనికితోడు విపరీతమైన ఎండ ఉండడంతో నానా అవస్థలు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఒకవేళ బస్సులు ఆపినా.. పెరిగిన రద్దీ వల్ల పదుల కిలోమీటర్లు నిలబడే ప్రయాణాలు సాగించాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని డిమాండ్‌కు తగినట్టు బస్సులను నడపాలని కోరుతున్నారు.

ఆత్మకూరులో జోరుగా మట్టి దందా

చూసిచూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు!

నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో గల పెద్దచెరువులో నుంచి కొందరు అక్రమంగా నల్లమట్టిని తరలిస్తున్నారు. సంబంధిత అధికారులు చూసీచూడనట్టుగా వ్యహరిస్తుండడంతో ఈ దందా జోరుగా సాగుతున్నదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ఇరిగేషన్ అధికారి విట్టల్ ఆదివారం ఉదయం చెరువు దగ్గరికి వెళ్లి పరిశీలించగా.. ఓ జేసీబీ, మూడు ట్రాక్టర్‌లు పట్టుబడ్డాయి. అయితే వాటిని పట్టుకున్న 15 నిమిషాల్లోనే తిరిగి వదిలేయడం.. ఓ గ్రామ పెద్ద మనిషి చెప్పడం వల్లే వదిలేశానని బదులివ్వడం పట్ల స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.పట్టుకున్న వాహనాలను ఎలా వదిలేస్తారని ప్రశ్నిస్తున్నారు. ఆయన దగ్గర జేసీబీ, ట్రాక్టర్ల ఫోటోలు ఉన్నాయని.. వాటిని తీసుకుని ఆయనపై కూడా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు స్థానికులు విజ్ఞప్తి చేశారు. లేని యెడల ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.



> **స్థానిక లీడర్ల సాయంతో జోరుగా దందా**
>
> 
>
> గత కొన్ని నెలలుగా ఆత్మకూరులో అధికారులు, స్థానిక లీడర్‌ల సహకారంతో యథేచ్ఛగా మట్టి దందాను చేస్తున్నారు. ఇలా అయితే రాబోయే తరానికి పర్యావరణం పరంగా అనేక సమస్యలు తలెత్తుతాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలి.
>
> - గంగన్న, గ్రామ మాజీ సర్పంచ్

ఆలయాల నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిధిలోని అల్లీనగర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గాలి పోచమ్మ శ్రీ ఎల్లమ్మ తల్లి, శ్రీ కట్ట మైసమ్మ తల్లి దేవాలయాల నిర్మాణానికి ఆదివారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమానికి గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రముఖులు, నాయకులు హాజరయ్యారు. ఆలయాల నిర్మాణం భక్తి భావనకు నిదర్శనమని.. కాబట్టి ప్రతీ ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జనాభాయ్, ప్రకాశం చారి, శ్రీనివాస్, అశోక్, బషెట్టి గారి రాజు, మద్దూర్ పెంటేష్, మద్దూరు లక్ష్మణరావు, నారాబోయిన కుమార్ ,ధర్మయ్య, మల్లేశం, బాలయ్య, సాయి కార్తీక్ అర్జున్, నాగేష్, శ్రీనివాస్ సత్యనారాయణ, సత్తన్న భాస్కర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీరప్ప బోనాలు..

నవతెలంగాణ-పుల్కల్



మండల కేంద్రమైన పుల్కల్‌లో బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవాలు ఈనెల 19 తేదీ శుక్రవారం నాడు ప్రారంభమయ్యాయి. ఈ మహోత్సవాల్లో భాగంగా ఆదివారం గొల్ల కురుమలు భారీ ఎత్తున బోనాలు తీశారు. ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా డప్పు వాయిద్యాలతో భారీ ఎత్తున నృత్యాలు చేస్తూ బాణా సంచా కాల్చుతూ.. రకరకాల వేషాధారణలతో నృత్యాలు చేస్తూ వేడుక నిర్వహించారు. ఈ ఉత్సవాలు వచ్చేనెల 2వ తేదీ వరకు కొనసాగుతాయని గొల్ల కురుమల ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. బీరప్ప ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గోపాలకృష్ణ కురుమ సంఘం సభ్యులు, పుల్కల్ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్తగా మల్లారెడ్డి



నవ తెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్తగా మేడ్చల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రొండ మల్లారెడ్డి నియామకమయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ శనివారం రాత్రి మల్లారెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను ఎప్పటికప్పుడు సమన్వయపరుస్తూ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు విజయానికి కృషి చేస్తామన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం సైనికుల్లా పనిచేయాలన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో నుంచి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మదుకు అత్యధిక మెజార్టీ అందించేందుకు కృషి చేస్తానన్నారు. తనను కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్తగా నియమించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రశాంతంగా బీసీ గురుకుల ఇంటర్, డిగ్రీ ప్రవేశ పరీక్ష

1774 మంది విద్యార్థుల హాజరు



నవతెలంగాణ-మెదక్

మహాత్మా గాంధీ జ్యోతి పూలే గురుకుల ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశానికి ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కన్వీనర్ రజినీ తెలిపారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన 7 పరీక్ష కేంద్రాల్లో 1973 మంది విద్యార్థులకుగానూ 1774 మంది 89.9 శాతం హాజరైనట్లు తెలిపారు. 100 మంది పరీక్షకు గై హాజరయ్యారు.

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

2024-25 సంవత్సరానికి మహాత్మ జ్యోతిబాపూలే ఇంటర్, డిగ్రీ ప్రవేశ కోర్సులకు నిర్వహించే పరీక్షలు సజావుగా నిర్వహించామని ఆర్‌సిఓ ప్రభాకర్ తెలిపారు హవేలీ ఘనపూర్ మహాత్మ జ్యోతిబా పూలే బాలికల కళాశాలలో నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగాయని తెలిపారు.

నువ్వోస్తానంటే.. నేనొద్దంటానా..

- కాంగ్రెస్‌లోకి భారీగా వలసలు
- గ్రామాల్లో పెరుగుతున్న వర్గపోరు
- మండలంలో మరి కొందరు చేరే అవకాశం



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

అధికార పార్టీ కాంగ్రెస్ గూటికి మండలంలో వలసలు పుంజుకున్నాయి గ్రామాలలో అధికార పార్టీ నాయకులు ఎమ్మెల్యే పట్లోలా సంజీవ రెడ్డి సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసేందుకు పావులు కదుపుతున్నారు. అందులో భాగంగానే బీఆర్ఎస్, బీజేపీ ఇతర పార్టీలకు చెందిన నాయకులను కాంగ్రెస్‌లో చేర్చుకునేందుకు తహతాహలాడుతున్నారు. 2019-20లో బీఆర్ఎస్ దాటికి అధికారంలోకి రాలేకపోయింది ఉద్యమం ఉధృతం కావడం రాష్ట్రం సాధించడంతో కాంగ్రెస్ అధికారంలోకి రాలేకపోయింది. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ పది సవత్సరాలు అధికారంలో ఉండడంతో ప్రజల్లో వ్యతిరేకత రావడంతో పార్టీ అధికారం లోకి రావడంతో కాంగ్రెస్ పార్టీ మండలంలో బలోపేతం అయింది. మాజీ జడ్పీటీసీ సురేందర్ రెడ్డి మధు నారాయణ గౌడ్‌లు మండలంలో ఎప్పటికి కప్పుడు రాజకీయ పరిస్థితులను అంచనా వేస్తూ ముందుకు సాగుతున్నారు. అందులో భాగంగానే ఇతర పార్టీ నాయకులను కాంగ్రెస్ ఆహ్వానిస్తుంది.

మండల కాంగ్రెస్‌లో వర్గపోరు

పెద్దశెంకరంపేట మండలం నారాయఖేడ్ నియోజకవర్గంలో కలిసినప్పటి నుంచి కాంగ్రెస్‌లో బలమైన వర్గపోరు కొనసాగుతుంది. నారాయణ ఖేడ్ నియోజకవర్గంలో కిష్టారెడ్డి, శెట్కార్ వర్గాలు బలంగా ఉన్నాయి కానీ ఇప్పుడు మండల నాయకులు వర్గాలుగా ఏర్పడి బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకుంటున్నారు. మండలంలోని కమలాపూర్ గ్రామ సర్పంచ్ కుంట్ల రాములును బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మండల నాయకుడు ఆహ్వానిస్తే అదే గ్రామానికి చెందిన నాయకులు మాకు తెల్పకుండ మా గ్రామ సర్పంచ్‌ను పార్టీలోకి ఎలా ఆహ్వానిస్తారని మండల నాయకున్ని నిలదీసాడు. ఒక గ్రామం కలుపుకోవడం మరో గ్రామంలో అయితే ఇరు వర్గాలు ఒక వర్గం వస్తాం అంటే మరో వర్గం వద్దు అనడం ఎంత వరకు సబబని మండిపడ్డారు. మండల నాయకులతో పాటు గ్రామ నాయకులు కూడా ఎమ్మెల్యేకు సైతం పిర్యాదులు చేస్తున్నారు. మండంలో బీఆర్ఎస్ నుంచి ఇప్పటికే భారీగా చేర్చుకున్నారు. చాలా గ్రామాలలో అధికార కాంగ్రెస్‌లో చేరడానికి సిద్ధమయ్యారు. 2014లో కిష్టారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయం లో అప్పటి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె సురేందర్ రెడ్డి వర్గ పోరు లేకుండా పార్టీని ఒంటి చేతితో నడిపించారు. మండలం కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేశారు. ప్రతి ఒక్కరిని పార్టీలో చేర్చుకోవాలన్నారు మండల గ్రామపంచాయతీ ఎన్నికలలోగా అన్ని గ్రామాలలో పార్టీని పటిష్టంగా చేయాలన్నారు. ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆదేశాల మేరకు మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేస్థామన్నారు.

నీలం విజయానికి ఆహర్నిశలుగా కృషి చేస్తాం

గౌడ సంఘం మండల అధ్యక్షులు వెంకట్ గౌడ్



నవతెలంగాణ-కొల్చారం

మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ విజయానికి ఆహర్నిశలుగా కృషి చేస్తామని కాంగ్రెస్ నాయకులు, గౌడ సంఘం మండల అధ్యక్షులు నాయిని వెంకట్ గౌడ్ అన్నారు. ఆదివారం 'నవతెలంగాణ'తో ఆయన మాట్లాడారు. సామాజిక వర్గానికి చెందిన నీలం మధు ముదిరాజ్ విజయానికి ఆహర్నిశలుగా కృషి చేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. అలాగే గత ప్రభుత్వాల పాలనలో బడా నాయకులకే సీట్లు కట్టబెట్టారని కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాజిక వర్గాలకు సైతం అవకాశాలు దక్కడం అదృష్టంగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే వార్డ్ మెంబర్ స్థాయి నుంచి సర్పంచ్‌గా ప్రాతినిథ్యం వహించిన నీలం మధు ముదిరాజ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంటుకు పంపే దిశగా అడుగులు వేయడం యావత్తు బీసీ సామాజిక వర్గం సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఏదేమైనా వచ్చే నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పా కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

నీలం మధు విజయానికి సైనికుల వలే పనిచేయాలి

ఎన్ఎస్‌యుఐ మెదక్ జిల్లా అధ్యక్షులు హరీష్ వర్ధన్



నవతెలంగాణ-నర్సాపూర్

కాంగ్రెస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు విజయానికి ఎన్ఎస్‌యుఐ నాయకులు సైనికుల వలే పని చేయాలని ఎన్ఎస్‌యుఐ మెదక్ జిల్లా అధ్యక్షులు హరీష్ వర్ధన్ అన్నారు. ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో యువన్యాయ్ కరపత్రాలు విడుదల చేసిన అనంతరం మహాబాద్‌కి దుకాణ్ కార్యక్రమం కోసం చర్చించారు. ఈ సందర్భంగా హరీష్ వర్ధన్ మాట్లాడుతూ ఎన్ఎస్‌యుఐ నాయకులు గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఇంచార్జి ప్రశాంత్ రాచకొండ, నియోజకవర్గ అధ్యక్షులు ప్రభు లింగం, వివిధ మండలాల అధ్యక్షులు నితీష్, ప్రశాంత్, రవితేజ, సాయి యాదవ్, నరేష్, అనిల్ పాల్గొన్నారు. ....

ఏబీవీపీ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

దాడికి పాల్పడిన నాయకులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలి
దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి హన్మకొండ దయాసాగర్



నవతెలంగాణ-మెదక్

ప్రముఖ దళిత రచయిత డా.పసునూరి రవీందర్, కవి నరేష్ కుమార్ సూఫీ మీద ఏబీవీపీ గూండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి హన్మకొండ దయాసాగర్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వరంగల్‌లో లౌకిక విలువలు - సాహిత్యం అంశం మీద సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరమ్ సదస్సు జరుగుతుండగా ఏబీవీపీ వాళ్ళు వచ్చి గొడవ చేసి బ్యానర్ చించేశారన్నారు. రచయితలు సభ త్వరగా ముగించుకొని బయటికి వస్తుండగా కేంద్ర సాహిత్య అకాడెమీ యువ పురస్కార గ్రహీత డా.పసునూరి రవీందర్ మీద, కవి నరేష్ కుమార్ సూఫీ మీద దాడి చేసి కొట్టారన్నారు. మరో ప్రముఖ కవయిత్రిని బూతులు తిట్టారని తెలిపారు. దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇది హేయమైన చర్యగా భావిస్తూ ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నీలం మధు రోడ్డుషోను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-మర్కుక్

మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ సోమవారం మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మర్కుక్ రానున్నట్లు మర్కుక్ మండల ముదిరాజ్ సంఘం నాయకులు తెలిపారు.ఆదివారం మండల పరిధిలోని పాతూరు గ్రామంలో విలేకర్లతో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి నీలం మదు నిర్వహించే రోడ్డుషో ర్యాలీకి మండలంలోని ముదిరాజ్ సంఘాల నాయకులు ,ముదిరాజ్ బిడ్డలందరూ విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. పాతూరు తాజా మాజీ సర్పంచ్ ఉప్పరి అరుణ నర్సింలు, పాతూరు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సిహెచ్. కనకయ్య, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు గుర్రాల నర్సింలు ,సిహెచ్ కనకయ్య, లింగ సత్యనారాయణ, వంటిమామిడి మార్కెట్ మాజీ డైరెక్టర్ నిమ్మకాయల గణేష్, మన్నె శ్రీనివాస్ గజ్వేల్ కో కన్వీనర్, కాశబోయిన స్వామి, నవీన్, సంజీవ్ శేఖర్, సాయి, రాజు, నర్సింలు ,తదితరులున్నారు.

హరీశ్ శుద్ధ మాటలు మానుకో

గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి



నవతెలంగాణ -గజ్వేల్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాజీ మంత్రి హరీష్ రావు పక్కా శుద్ధ మాటలు మాట్లాడుతున్నారని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి అన్నారు. ఆదివారం గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని గజ్వేల్ పట్టణంలో కోలాభిరామ్ ఫంక్షనాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభకు అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ 6 గ్యారంటీలు పక్క అమలవుతున్నాయని, మాజీ మంత్రి హరీష్ రావుకు ప్రజల ఆదరణ దక్కకపోవడంతో ఏమేమో మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. రూ 30 వేల కోట్ల రుణమాఫీని ఆగస్టు లోపు చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడంపై హరీష్ రావుకు చెమటలు పట్టినట్లు ఆయన అన్నారు. ప్రజల నుండి కాంగ్రెస్ ప్రభుత్వ కి మంచి ఆదరణ వస్తుందన్నారు. అనంతరం డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ లు ఎలక్షన్ రెడ్డి, భూమిరెడ్డి, గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ మాట్లాడుతూ మాపై మొదల నుండి కేసీఆర్, హరీశ్ రావు కక్షగట్టినట్లు వారు విమర్శించారు. తాము ఎమ్మెల్యే పదవులకు పనికిరామని కెసిఆర్ అనుకున్నట్లు వారు ఆరోపించారు. గజ్వేల్ నియోజకవర్గంలో కొండపాకను కల్పవద్దని అనేక సార్లు చెప్పినా కావాలని మాజీ మంత్రి హరీశ్ రావు కొండపాకను గజ్వేల్ లో కలిపినట్లు వారు విమర్శించారు. పది సంవత్సరాలు కేసీఆర్ ఆయన కొడుకు కేటీఆర్ అల్లుడు హరీశ్, కూతురు కవిత, సమీప బంధు ఎంపీ సంతోష్ మాత్రమే సంతోషంగా ఉన్నారు తప్ప తెలంగాణ నాలుగు కోట్ల మంది జరిగింది ఏమీ లేదన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లారెడ్డి, నరేందర్, శ్రీనివాస్, రమేష్ రెడ్డి, సలీం, శివారెడ్డి, లక్ష్మారెడ్డి, రాజు, నక్క రాములు గౌడ్, సాజిద్ బేగ్ ,నక్క రేగొండ, గుంటక శ్రీనివాస్, సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, వహీద్,తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఇంటి ముఖం పట్టించాలి

నవతెలంగాణ -గజ్వేల్

ఎస్సీ ఎస్టీ మైనార్టీ హక్కులను కాలరాస్తున్న మతతత్వ పార్టీ బిజెపిని పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ పిలుపునిచ్చారు. ఆదివారం గజ్వేల్ పట్టణం అంబేద్కర్ భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి సామాజిక న్యాయ ఎజెండా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హక్కులను కాల రాస్తున్న కాషాయ పార్టీని ఇంటి ముఖం పట్టించాలన్నారు. ఈ సమావేశంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి,మానవ హక్కుల వేదిక నాయకులు మల్లేశం, వివిధ సంఘాల నాయకులు పి.ఎల్లయ్య,కాశీం,బాస్కర చారి ,సత్తయ్య,కనకప్రసాద్,రాజు,చంద్రయ్య ,న్యాయవాది బత్తుల రాజు ,ఎల్లం పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థిని ఓడించాలి



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థిని ఓడించాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. బుధవారం చిన్న శంకరంపేట బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ పార్టీ రోడ్ షోలో హరీష్ రావు మాట్లాడుతూ. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వంద రోజులలో అమలు చేస్తామని చెప్పి నాలుగున్నర నెలలు గడిచిన ఒక్క హామీ నెరవేర్చలేదని హరీష్ రావు ఎద్దేవ చేశాడు. రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి మహిళలకు రూ.2500ల పెన్షన్ ఇస్తామని ఇచ్చార అని? కార్యకర్తలను అడిగారు, సంక్షేమ పథకాలు పొందినవారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని లబ్ధి పొందని వారు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని మహిళలకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ తరపున కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే మీలో ఉండి సేవ చేస్తానని హామీ ఇచ్చారు. మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో ఓటమి చవిచూసిన నన్ను ఇప్పుడు మెదక్ ఎంపీగా వెంకట్రామిరెడ్డిని గెలిపిస్తే మీ సాధక బాధకాలలో కష్టనష్టాలలో మీతో పాలుపంచుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏకే గంగాధర్ రావు, కాంటారెడ్డి తిరుపతిరెడ్డి, జెడ్పిటిసి పట్లోరి మాధవి రాజు, లక్ష్మారెడ్డి, లక్ష్మణ్. మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను నిలదీయాలంటే మాకు బలగం బలం మీరే

నవతెలంగాణ -వెల్దుర్తి

గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు మాయమాటలు చెప్పి ప్రజా పాలన చేపట్టి ప్రజలను కాపాడుతామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ నేటి వరకు కూడా ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాం రెడ్డికి మద్దతుగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డితో కలిసి రోడ్ షో నిర్వహించారు. ముందుగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తనను గెలిపించినందుకు కృతజ్ఞత లు తెలిపారు. తనకు తోడుగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకరాంరెడ్డిని కూడా అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ఇద్దరం కలిసి అభివృద్ధి చేస్తామన్నారు. ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ యువత ఎంతో చదువుకొని చిన్నచిన్న పనులకే పరిమితమవుతున్నారని, అలా కాకుండా కోట్లు వెచ్చించి నైపుణ్యత కలిగించి జాబ్‌మేళ నిర్వహించి ఉద్యోగాలు కల్పిస్తానని సభాముఖంగా ప్రకటించారు. సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు వెంకటరామిరెడ్డికి మద్దతుగా ప్రజలకు అభివాదం చేస్తూ తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంలో సుభిక్షంగా లేకపోవడం గమనిస్తూనే ఉన్నామన్నారు. మీరంతా సుభిక్షంగా ఉండాలంటే బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి మా బలగంగా ఉండి బలాన్ని చేకూర్చి అసెంబ్లీలో పార్లమెంటులో ప్రశ్నించే హక్కును కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలతోపాటు రుణమాఫీని కూడా అమలు చేయక మరల లోకసభ ఎన్నికల్లో ఓట్లు అడిగితే మీరంతా ప్రశ్నించాలన్నారు ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేయకపోతే సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి లేకపోతే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా దానికి నువ్వు సిద్ధమా అని మరోసారి సవాలు చేశారు. మండుటెండల్లో కాలేశ్వరం నీళ్లను తెచ్చి పంటను సమృద్ధిగా పండేందుకు కృషి చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. వెంకట్రాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని పార్లమెంటుకు పంపించి మన వాటా మనకోసం కొట్లాడేందుకు సిద్ధం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, జెడ్పిటిసి రమేష్ గౌడ్, ఎంపీటీసీ మోహన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ అనంత రెడ్డి, పడిగే నరసింహులు, తోట నరసింహులు, సింగయ్యపల్లి గోవి, కోదండ కృష్ణ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, స్టేషన్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని మార్చలేము.. కానీ సవరణ చేయగలం

- కేసీఆర్, కేటీఆర్‌లను గాగ్రామాల్లో నిరగనివ్వం
- బీజేపీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు



నవతెలంగాణ-మెదక్

అంబెద్కర్ రాసిన రాజ్యాగాన్ని మార్చుడు సాధ్యమేనా అనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చదువుకుంటే తెలిసుండేదని బీజేపీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు ఆరోపించారు. ఆదివారం మెదక్ బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజ్యాంగం మార్చేందుకు బీజేపీ సర్జికల్ స్ట్రైక్ చేసే కుట్ర చేస్తుందని, 4వందల సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మోడీ మారుస్తాడని సీఎం తప్పుడు ప్రచారం చేస్తున్నాడని ఆరోపించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మళ్లీ పుట్టినా రాజ్యాంగాన్ని మార్చడం సాధ్యం కాదని స్వయంగా మోడీ చెప్పిన విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. కేవలం రాజ్యాంగ సవరణ మాత్రమే చేస్తారని, అది ఇప్పటి వరకు 106 సార్లు మీ కాంగ్రెస్ పాలనలోనే జరిగిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ హయంలో షాబాను అనే ముస్లిం మహిళలు సుప్రీం ఇచ్చిన మనోవర్తి తీర్పును అప్పటి పాలకులు చించిపారేశారని, కానీ బీజేపీ ప్రభుత్వం ట్రిపుల్ తలాక్ రద్దు చేసిన మోడీ గురించి ముస్లిం మహిళలు ఆలోచించాలన్నారు. రాజ్యాంగ సవరణ ఎన్నిసార్లు జరిగిందో సీఎం తెలుసుకోవాలని దేశంలో ఎమర్జెన్సీ తెచ్చి ప్రజలను, మీడియాని అణిచివేసింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. ఏడేళ్ల అధికారంలో ఉండి చెప్పి మరీ 370 ఆర్టికల్ రద్దు చేశాం, ఓబీసీలకు రిజర్వేషన్‌లు మోడీ ప్రభుత్వమే కల్పించిందన్నారు. రాజ్యాంగ సవరణ పై తాము చర్చకు సిద్ధమని, రేవంత్ రెడ్డి సిద్ధమా అని సవాల్ విసిరారు. ఆ నాడు ఎన్నికల బరిలో నిలిచిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను ఓడించింది కాంగ్రెస్ పార్టీ కాదా అని అన్నారు. కాంగ్రెస్ తీరు చూస్తే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ లో అయ్యా కొడుకులు జై శ్రీరామ్ అంటే కడుపు నిండుతుందా అంటున్నారని, ఇదే మాట ముస్లిం, ఆదివారం ప్రార్థన మందిరాల వద్ద చెప్పగలరా అని ప్రశ్నించారు. జై శ్రీరామ్ అంటేనే కేసీఆర్, కేటీఆర్‌లను గ్రామాల్లో తిరగనిస్తామని లేని పక్షంలో వారికి వ్యతిరేకంగా నినాదాలు ఉంటాయని హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కంటే రేవంత్ రెడ్డి ఒక ఆకు ఎక్కువే చదివాడని లిక్కర్ కేసులో కవిత బెయిల్ కోసం బీజేపీ, బీఆర్ఎస్‌లు సీట్లు పంచుకున్నాయని కొత్త నాటకం మొదలు పెట్టాడని అరెస్ట్ చేయకుంటే చేయలేదని, చేస్తే బెయిల్ కోసం లోపాయికారి ఒప్పందం అంటూ ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో కేసీఆర్ లక్షల కోట్లు కొల్లగొట్టాడని, రికవరీ చేసి పేదలకు పెంచుతామని రాహుల్ ఇప్పటి వరకు ఎంతమందికి పంచావో చెప్పాలని డిమాండ్ చేశారు. సీబీఐ రాష్ట్రంలోకి రావద్దని కేసీఆర్ తెచ్చిన 51 జీవో ఎందుకు రద్దు చేయలేదో తెలపాలన్నారు. ఇప్పటికైనా నిజం తెలుసుకొని మాట్లాడడం నేర్చుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ మురళి యాదవ్, పంజా విజయ్, సంగమేశ్వర్, అసెంబ్లీ కన్వీనర్ ఎక్కలదేవి మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ ఎన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్‌తో పాటు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌కు జై కొడుతున్న ప్రజానీకం



నవతెలంగాణ-తొగుట

తెలంగాణ రాష్ట్రానికి కేసీఆరే శ్రీ రామ రక్ష అని, కేసీఆర్ లేని పాలన, లోటు స్పష్టంగా కనిపిస్తుందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాం రెడ్డి, సొసైటీ చైర్మన్ కె హరికష్ణా రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దోమల కొమురయ్యలు అన్నారు. ఆదివారం మెదక్ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక హనుమాన్ దేవాలయంలో వెంకట్రామరెడ్డి ఘన విజయం సాధించాలని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ ఎన్ని కల్లో బీఆర్ఎస్ పార్టీకి ఘన విజయం అందించా లని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తోయేటి ఎల్లం, కో ఆప్షన్ సభ్యులు ఎండీ కలీమొద్దీన్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు చిలువేరి మల్లా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు నంట పరమేశ్వర్ రెడ్డి, బోయిని శ్రీనివాస్, తగరం అశోక్, సూరంపల్లి స్వామి, బూత్ కమిటీ అధ్యక్షుడు గడ్డం రాఘవు లు, నాయకులు దుబ్బాక కనకయ్య, ఐలయ్య, రమేష్, పరమేష్ గ్రామ యూత్ అధ్యక్షులు మండ ల కుమార్, నంట. సతీష్ రెడ్డి, మండల. లింగం,తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా


అనుచిత పోస్టింగ్‌లు పెడితే చర్యలు
మీడియా మానిటరింగ్ సెల్ ద్వారా పర్యవేక్షణ
జిల్లా ఎస్పి బి.బాలస్వామి



నవతెలంగాణ - మెదక్

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ సందర్భంగా ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందని, సోషల్ మీడియా సైట్లపై ప్రత్యేక నిఘా ఉంచామని జిల్లా ఎస్పి బి. బాలస్వామి పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున పౌరులు బాధ్యతగా నడుచుకోవాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, పోలీసు శాఖ అధ్వర్యంలో సోషల్ మీడియా మానిటరింగ్ సెంటర్‌లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. ఎవరైనా ఇతర వ్యక్తులను, రాజకీయ పార్టీలను ఉద్దేశించి సోషల్ మీడియా అయిన వాట్సప్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ మొదలగు వాటిలో అనుచితమైన వాఖ్యలు, అనుచిత పోస్టింగ్‌లు పెడితే అలాంటి వారి ఎలక్ట్రానిక్ డివైజ్‌లు సీజ్ చేసి వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కావున ప్రజలందరూ ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు.

నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా



నవ తెలంగాణ- దుబ్బాక

నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో ఇంటికి పెద్ద దిక్కువలే అండగా ఉంటానని, పీవీఆర్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు సేవా కార్యక్రమాల్ని కొనసాగిస్తానని బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి పరిపాటి వెంకట్రామారెడ్డి చెప్పారు.నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్య,నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తానని హామీ ఇచ్చారు.ఆదివారం అక్బర్ పేట భూంపల్లి మండలం నగరం పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన 'దుబ్బాక నియోజకవర్గ పీవీఆర్ ట్రస్ట్ వాలంటీర్ల సమావేశం'లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,బీఆర్ఎస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జ్ భూంపల్లి మనోహర్ రావు తో కలిసి వెంకట్రామారెడ్డి పాల్గొన్నారు.అనంతరం ఎంపీ అభ్యర్థి వెంకట్రామారెడ్డి,ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు.కాంగ్రెస్ సర్కారు పనితీరు మాటల్లోనే తప్ప చేతల్లో లేదన్నారు.ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో ఈ రాష్ట్ర సర్కారు పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో రైతులను కంటతడి పెడుతున్న రేవంత్ సర్కార్ కు ,మత విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీకి గట్టి గుణపాఠం చెప్పాలన్నారు.అన్నదాతలను గుండెల్లో పెట్టుకొని చూసిన మాజీ సీఎం కేసీఆర్ కు అండగా నిలబడి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు కాంగ్రెస్ వైఫల్యాలు,బీజేపీ ఆగడాలను ఎప్పటికప్పుడు ఎత్తిచూపుతూ ప్రజలకు వివరించాలని పీవీఆర్ ట్రస్ట్ వాలంటీర్లు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలకు ఈ సందర్భంగా వారు దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో దుబ్బాక జెడ్పీటీసీ కడ్తాల రవీందర్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాష్,బీఆర్ఎస్ నాయకులు రొట్టె రాజమౌళి,కోమటిరెడ్డి వెంకట నరసింహారెడ్డి,సోలిపేట సతీష్ రెడ్డి,నియోజకవర్గ బీఆర్ఎస్ మండలాధ్యక్షులు బాణాల శ్రీనివాస్,జీడిపల్లి రవి,రాంరెడ్డి,నాయకులు చింతల కష్ణ,మూర్తి శ్రీనివాస్ రెడ్డి,పోతనక రాజయ్య,దేవరాజు,పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

దళిత మోర్చా అధ్యక్షునిగా నక్క రాములు



నవ తెలంగాణ-మిరుదొడ్డి

భారతీయ జనతా దళిత మోర్చా మిరుదొడ్డి మండల అధ్యక్షులుగా నక్క రాములు నియమితులైనారు. సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు గంగడి మోహన్ రెడ్డి, మెదక్ పార్లమెంటరీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు ఆదేశాలనుసారం మిరుదొడ్డి మండల బిజెపి అధ్యక్షులు ఎలుముల దేవరాజు నియామక పత్రాన్ని అందజేశారు.

కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం దుర్భిక్షం



నవతెలంగాణ -గజ్వేల్

నాడు బీఆర్ఎస్ కెసిఆర్ పాలన ప్రజలకు సుభిక్షంగా ఉండేదని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గజ్వేల్ మండలంలోని రిమ్మనగూడ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి కి మద్దతుగా ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. నేడు కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో కారు చీకట్లు అలుముకున్నాయని ఆయన విమర్శించారు. ఆరు గ్యారెంటీలో బస్సు ప్రయాణం మినహా మిగతా గ్యారంటీలకు గ్యారంటీ లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు జడ్పీటిసి పంగ మల్లేశం, ప్యాక్స్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్,మండల సమన్వయ సభ్యులు మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, మద్ది రాజిరెడ్డి, బొల్లారం ఎల్లయ్య, జ్యోతి స్వామి , బారసా నాయకులు రమేష్ గౌడ్, నాథని అశోక్ రావు, కే.నర్సింలు , బాస్కర్, పొట్ట యాదగిరి శివ కుమార్, మనోహర్, పంగ మోహన్ బాబు రిమ్మనగూడ నాయకులు బాల్ రాజు గౌడ్, శ్రీనివాస్, దశరథ, సాయి తేజ, యశ్వంత్, స్వామి, రవి, మహేష్ ఉన్నారు.

శ్రీ మహంకాళి విగ్రహ ప్రతిష్ట

నవ తెలంగాణ- మిరుదొడ్డి : శ్రీ మహంకాళి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కన్నుల పండుగ కొనసాగింది. విగ్రహ ప్రతిష్ట లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో నూతన ఆలయం వద్ద ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. దుబ్బాక నియోజకవర్గం లోని మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో శ్రీ మహంకాళి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా పురోహితుడు జయరాం శర్మ మాట్లాడుతూ, గ్రామంలో నూతనంగా శ్రీ మహంకాళి విగ్రహ ప్రతిష్ట చేయడం శుభ పరిణామం అన్నారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిక



నవతెలంగాణ-మర్కుక్

మెదక్ పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ను బారీ మెజార్టీతో గెలవడం ఖాయమని డిసిసి జిల్లా అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వరదరాజ్ పూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ నుండి నర్సారెడ్డి సమక్షంలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో తాజా మాజీ వార్డు సభ్యులు సాధమైన కైలాసం, సీనియర్ నాయకులు బ్రహ్మానంద రెడ్డి , రెడ్డమైన రాములు ,చిల్లక్షంద్రం ,మీసాల చంద్రం, కొండ వెంకటేష్ ,బోళ్ల ప్రభాకర్, మూర కనకయ్య ,అంతని కిష్టయ్య ,గొడుగు కోటయ్య, వల్లపు ముత్యాలు, వల్లపు శ్రీను బొల్లారం ,రవి మీసాల మధులున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ ,గ్రామ అధ్యక్షులు మడమైన కిష్టయ్య ,యువజన అధ్యక్షులు అంతని ప్రభాకర్,తదితరులున్నారు.

చేపల వేటకు వెళ్లి ఓ వ్యక్తి మృతి

నవ తెలంగాణ-దౌల్తాబాద్



చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి చెరువులో మునిగి మృతి చెందిన ఘటన సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామంలో శనివారం అర్ధ రాత్రి చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి బుడగ జంగం పెద్ద కిష్టయ్య (33) చేపలు పట్టి అమ్ముకుంటూ జీవనం సాగించేవాడు. శనివారం అర్ధరాత్రి ఎప్పటి లాగానే దుర్గయ్య తిరుమలాపూర్ గ్రామ శివారులోని చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లాడు. చేపలు పడుతున్న క్రమంలోనే ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ప్రాణాలు విడిచాడు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నిర్వాసితుల చుట్టూ ఓట్ల రాజకీయం

కాంగ్రెస్, బిజెపి, బి ఆర్ ఎస్ పార్టీలు ఎవరికి వారే సమావేశాలు.

నవతెలంగాణ- గజ్వేల్



మెదక్ పార్లమెంటు ఎన్నికలు వచ్చే నెల 13న జరగనున్న నేపథ్యంలో అన్ని పార్టీల అభ్యర్థులు గజ్వేల్ పట్టణంలో ఉన్న మల్లన్న సాగర్ నిర్వాసితుల ఓట్ల కోసం వారం రోజులుగా ప్రదక్షిణలు చేస్తున్నారు. ప్యాకేజీలు, తమకు వచ్చే బెనిఫిట్స్ పూర్తిస్థాయిలో ఇప్పించే వారికి అండగా ఉండాలని నిర్ణయించుకున్నప్పటికీ అన్ని పార్టీల నాయకులు నిర్వాసితులతో రహస్య సమావేశాలు నిర్వహించుకుంటున్నారు. మెదక్ ఎంపీ ఎన్నికల్లో మల్లన్నసాగర్, కొండ పోచమ్మసాగర్ నిర్వాసితుల అంశం ప్రధాన గా మారింది. ప్రధాన పార్టీల మధ్య మాటల యుద్ధానికి దారితీస్తున్నది. వీరిని ఎలాగైనా తమవైపు తిప్పు కోవాలనే ప్రయత్నంలో భాగంగా నేతలు ప్రయత్నిస్తు న్నారు. గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ముట్రాజ్పల్లి, సంగాపూర్ గ్రామాల పరిధిలో నిర్వాసితులకు మల్లన్న సాగర్ కాలనీని నిర్మించిన సంగతి తెల్సిందే. మల్లన్నసాగర్ రిజర్వాయర్ నిర్మాణం వల్ల తొగుట మండలంలో పల్లెపహాడ్, వేములఘాట్, ఏటిగడ్డ కిష్టాపూర్, లక్ష్మాపూర్, రాం పూర్, బ్రాహ్మణ బంజేరుపల్లి, కొండపాక మండలం సింగారం, ఎర్రవల్లి గ్రామాలు పూర్తిగా ముంపునకు గురైన సంగతి తెలిసిందే. కాగా ఏటిగడ్డ కిష్టాపూర్లో 1,253, లక్ష్మాపూర్లో 388, వేములగాట్లో 1,252, పల్లెపహాడ్లో 921, రాంపూర్లో 320, బ్రహ్మణ బంజే రుపల్లిలో 267, ఎర్రవల్లిలో 800, సింగారంలో మరో 330కుపైగా కుటుంబాలున్నాయి. ఈ లెక్కన ఆయా గ్రామాలకు చెందిన సుమారు 10వేలకు పైగా ఓట్లు గజ్వేల్ మున్సిపాలిటీకి బదిలీ అయ్యాయి. ప్రతి కుటుంబానికి రావలసిన ప్యాకేజీ కింద రూ 7.5 లక్షలు, ఇల్లు వద్దంటే వారికి ఓపెన్ ప్లాటు తో పాటు ఐదు లక్షలు పంపిణీ చేయాలి. అంతేకాకుండా 18 సంవత్సరాల పైన వారు ఉంటే ఇల్లు లేదా ఓపెన్ ప్లాటు. రూ 5 లక్షల రూపాయలు ఇచ్చారు. కొండపోచమ్మసాగర్ నిర్మాణం వల్ల ములుగు, మండలంలోని మామిడ్యాల, బహిలంపూర్, తానే దార్పల్లి, తాండ గ్రామాలు ముంపునకు గురికాగా వీరికి ఇదే మండలంలోని తున్కిబొల్లారంలో నిర్వాసిత కాలనీ నిర్మించి ఇచ్చారు. ఈ కాలనీలో 1,328 కుటుంబాలు ఉండగా, 5,300 కుటుం బాలు, 3,761 మంది ఓటర్లు ఉన్నారు. ఇక్కడ కూడా ఇంకా ఎన్నో సమస్యలు పెండింగ్లో ఉన్నాయి. మాజీ కలెక్టర్, ప్రస్తుత బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి అధ్వర్యంలోనే భూ సేకరణ ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్మాణం జరిగింది. సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ గట్టిగా ప్రచారం నిర్వహించుకుంటుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ పట్టణంలో ఈ విషయాన్ని ప్రస్తావించారు. ఈ అంశంపై స్పందించిన మాజీ మంత్రి హరీశ్ రావు స్పందిస్తూ కొండపోచమ్మ, మల్లన్న సాగర్ భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ కాలనీల నిర్మాణం జరి గిన సంగతి తెల్సిందే. వెంకట్రామిరెడ్డి నిర్లక్ష్యం వల్లే నిర్వాసితులు సమస్యలతో అల్లాడుతున్నార ని, ఆయనకు ఈ ఎన్నికల్లో బుద్ధిచెప్పాలని నిర్వాసితులకు కాంగ్రెస్ పార్టీ పిలుపునిస్తుంది. సాక్షాత్తూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మెదక్ ఎంపీ ఎన్నికల ప్రచార సభల్లో ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ వెంకట్రామిరెడ్డిని ఓడించాలని చెబుతున్నారు. వెంకట్రామిరెడ్డి స్థాని కుడు కాదని, ఆయనకు ఓట్లు ఎలా వేస్తారని ప్రశ్నిస్తున్నారు. ధీటుగా బదులిచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇక్కడ పది, పన్నెండు గ్రామాల ప్రజల నిర్వాసితులైనా ఉత్తర తెలంగాణలోని లక్షలాది ఎకరాలకు సాగు, తాగునీరు అందేలా చేయడంలో వెంకట్రామిరెడ్డి కృషి కారణమని చెబుతున్నారు. నేడు నగర దాహా ర్తికి మల్లన్నసాగర్, మల్లన్నసాగర్లు ప్రత్యామ్నాయ వనరులుగా మారాయని మాజీ మంత్రి హరీశ్ రావు చెప్పుకొచ్చారు. ఇదిలా ఉండగా బీజేపీ అభ్యర్థి రఘునందనరావు సైతం వెంకట్రామి రెడ్డి నిర్వాసితులను మోసం చేశారని ప్రచార సభల్లో చెబుతున్నారు. మరోవైపు ఈనెల 21న మల్లన్నసాగర్ నిర్వాసితులు బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి వ్యతిరేకంగా సమావేశం ఏర్పాటు చేయడం కూడా చర్చనీయాంశంగా మారింది. మొత్తానికి ప్రధాన పార్టీల్లో నిర్వాసితుల కీలకంగా మారిన నేపథ్యంలో వీరి అంశంపై విమర్శలు, ప్రతి విమర్శలు రోజురోజుకు వేడెక్కుతున్నాయి. ప్రచార పర్వం ఊపందు కుంటున్న తరుణంలో రాబోవు రోజుల్లో ఈ అంశం మరిన్ని విమర్శలు ప్రతి విమర్శలు వచ్చే అవకాశమ న్నది. ప్రధానంగా మూడు పార్టీలు కొండపోచమ్మ, మల్లన్న సాగర్ కాలనీ ఓట్ల చుట్టూ రాజకీయం తిరుగుతుందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

కుంభకోణాల కాంగ్రెస్ పార్టీని ఓడించాలి

బీజేపీ మండల ఉపాధ్యక్షులు శివారెడ్డి



నవతెలంగాణ కొమురవెల్లి

కుంభకోణాల కాంగ్రెస్ పార్టీని ఓడించాలని బిజెపి మండల ఉపాధ్యక్షుడు వంగా శివారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మర్రి ముచ్చాలలో కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన లో గడ్డి నుంచి మొదలు పెడితే బొగ్గు దాకా కుంభకోణాలకు పాల్పడి లక్షల కోట్ల దేశ సంపదను కాంగ్రెస్ నాయకులు దోచుకున్నారని ఆరోపించారు. సామాన్య ప్రజల సమస్యలు పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ నీ ప్రజలే దూరం పెట్టారని అన్నారు. రాష్ట్రంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఓట్ల కోసం కనపడ్డ దేవుళ్ళ మీద ఒట్టు వేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరోసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని వారికి ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్ర సంపద దోచుకున్న కెసిఆర్ కుటుంబం జైలుకు వెళ్తుందని, బీఆర్ఎస్ పార్టీ భూస్థాపితం కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లం కిష్టయ్య, పిన్నింటి ముకుందరెడ్డి, వంగాబాపురెడ్డి, ఉదకంస్వామి , చింతల శ్రీరామ్, తలారి నాగరాజు, శ్రీనివాస చారి, వంగా నర్సిరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు

రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపిస్తాం

బిజెపి మండల అధ్యక్షులు రాజాగారి రాజా గౌడ్



నవతెలంగాణ- రాయపోల్

రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి మెదక్ ఎంపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపిస్తామని రాయపోల్ బిజెపి మండల అధ్యక్షులు రాజాగారి రాజా గౌడ్ అన్నారు. ఆదివారం రాయపోల్ మండలంలోని లింగారెడ్డి పల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం మొత్తం బిజెపి పార్టీకి పట్టం కడుతున్నారని మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు. మెదక్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే రఘునందన్ రావును గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు పదవుల కోసం బీఆర్ఎస్, బీఎస్పీ, కాంగ్రెస్ పార్టీలు మారడం జరిగిందని బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి జిల్లా కలెక్టర్గా ఉండి మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టుల నిర్మాణంలో రైతులను అరిగోసలు పెట్టారన్నారు. అక్రమంగా భూములు లాక్కొని నట్టేట ముంచిన ఘనత వెంకటరామిరెడ్డిదేనన్నారు. అలాంటి అభ్యర్థులకు ఓటు వేసి ఎంపీగా గెలిపిస్తే మెదక్ నియోజకవర్గాన్ని తాకట్టు పెడతారని మండిపడ్డారు. రఘునందన్ రావు కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించి నరేంద్ర మోడీకి బహుమతిగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజిరెడ్డి , రామ్ సాగర్ ఉపసర్పంచ్ రాజిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు నరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు నీల స్వామి, కృష్ణ గౌడ్, ఓబీసీ మండలాధ్యక్షులు స్వామి, నాయకులు కృష్ణ, సత్యపాల్ రెడ్డి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-బెజ్జంకి



వాహనం అదుపుతప్పి పడిపోవడంతో తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గుండారం గ్రామ శివారులో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు వెల్లడించిన వివరాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామానికి చెందిన రణం లింగయ్య (41) సెంట్రింగ్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 24న బెజ్జంకిలో కూలీ పని చేసుకుని ద్విచక్ర వాహనంపై తన ఇంటికి తిరుగు ప్రయాణంలో గుండారం గ్రామ శివారులో వాహనం అదుపుతప్పి పడిపోయి తలకు తీవ్ర గాయాలయ్యాయి. హైదాదాబాద్ గాంధీ ఆస్పత్రి యందు చికిత్స పొందుతూ బాధితుడు లింగయ్య మృతి చెందాడని పోలీసులు తెలిపారు. మృతుని భార్య విజయ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్ఐ క్రిష్ణారెడ్డి తెలిపారు.

దేశాన్ని ప్రమాదంలోకి నెడుతున్న బీజేపీ

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్

నవ తెలంగాణ-సిద్దిపేట



రాబోయే ఎంపీ ఎన్నికల్లో విద్య వ్యతిరేక విధానాలను అవలంభించిన బీజేపీ ప్రభుత్వాన్ని విద్యార్థులు, యువకులు ఓడించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ పిలుపునిచ్చారు. ఆదివారం ఎడ్ల గురువారెడ్డి భవన్లో జరిగిన ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశము లో ఆయన మాట్లాడారు. అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ మౌళిక సూత్రాలకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి)-2020 రద్దు చేయాలని, విద్యా కాషాయీకరణ, విద్యా ప్రైవేటీకరణ, విద్యా కేంద్రీకరణ కోసమే నూతన విద్యా విధానమని అన్నారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యను దూరం చేసే కుట్ర అమలు చేస్తున్నారన్నారు. దేశంలోనీ సుసంపన్నమైన, వైవిధ్య భరితమైన భిన్నత్వంలో ఏకత్వానికి బదులు, విద్యాకాషాయికరణ, హిందుత్వ ఆధారిత రాజ్యాన్ని, సమాజాన్ని స్థాపించడానికి బాటలు వేస్తుందన్నారు. ఈ విద్యా విధానంలో ప్రైవేటు విశ్వవిద్యాలయలను, విదేశీ విశ్వవిద్యాలయాలను అనుమతిస్తారని తెలిపారు. ఇలాంటి లోపాల పుట్ట ఉన్న నూతన జాతీయ విద్యా విధానంను ప్రజలందరూ తిరస్కరించాలన్నారు. ఏఐఎస్ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్, జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్, జక్కుల అనిరుద్, కావేరి లు పాల్గొన్నారు.

పేదింటి ఆడపిల్ల పెళ్లికి ఎంపీపీ ఆర్థిక సాయం

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన తలారి వెంకటయ్య, విజయ, దంపతుల కూతురు కల్పన వివాహానికి మద్దూరు ఎంపీపీ బద్దిపడిగ కృష్ణా రెడ్డి రూ.5000ల ఆర్థిక సాయం అందచేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బాలనర్సయ్య, కనుకయ్య, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని వ్యతిరేకించే పార్టీలను ఓడించండి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ళబండి శశిధర్ పిలుపు

నవతెలంగాణ-మద్దూరు



పార్లమెంట్ ఎన్నికల్లో భారత రాజ్యాంగాన్ని వ్యతిరేకించి, నిర్వీర్యం చేసే పార్టీలను ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ళబండి శశిధర్ పిలుపునిచ్చారు. మద్దూరు మండల కేంద్రం, వల్లంపట్ల, రేబర్తి, గ్రామాలలో సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ను గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో జీఎస్టీ పేరా ప్రజలపై అధిక పన్నులు మోపిందని, ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచిందని పెట్టుబడిదారులకు దేశ సంపద దోచిపెట్టిన మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. దేశంలో సమతుల్యత లేని అభివృద్ధిని మోడీ చేస్తున్నారని దక్షిణ భారతదేశంలో నిధుల కేటాయింపులు, నీటి కేటాయింపులు, ప్రాజెక్టుల నిర్మాణం, రైలు మార్గాల నిర్మాణం లేదని తెలిపారు. తీవ్రమైన నిర్లక్ష్యం వివక్షత చూపుతున్నారని తెలిపారు. కేవలం అంబానీ, ఆధానీల మెప్పు కోసమే దేశ సంపదను లూటీ చేస్తున్నారన్నారు. జీరో అకౌంట్ ద్వారా 15 లక్షల రూపాయలు ప్రతి ఒక్కరి అకౌంట్లో వేస్తామనే మాట జూట అని అన్నారు. ఎన్నికలలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని పంటలకు 500 బోనస్ ఇవ్వాలన్నారు. ఏకకాలంలో పంటల రుణమాఫీ రెండు లక్షలు చేయాలని ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే ప్రజల నుంచి వ్యతిరేకత తప్పదని తెలియజేశారు. ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థి పేద ప్రజల పక్షాన నికరంగా పోరాడే నాయకుడు ఎండి జహంగీర్ అన్నారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన మీ అమూల్యమైన ఓట్లు వేసి సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి, తాటికొండ రవి, సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ కుమారుడు ఎండి.సలీమ్ నాయకులు సుంకోజు ప్రశాంత్ అప్సర్. మహబూబ్, తయ్యాబ్ తదితరులు పాల్గొన్నారు

పార్లమెంటులో ప్రశ్నించే గొంతును గెలిపించండి

సిపిఎం పార్టీ పేదల పక్షాన పోరాటం

రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య

నవతెలంగాణ -కొమురవెల్లి



పార్లమెంటులో ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతును గెలిపించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య అన్నారు. సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం రాంసాగర్ లో ఆదివారం భువనగిరి ఎంపీ అభ్యర్థి జహంగీర్ గెలుపు కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అడివి మాట్లాడుతూ ప్రస్తుతం అధికారంలో ఉన్న పాలకులు ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కులాల మతాల పేరుతో ఓట్లు



అడుగుతున్నారని అ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీ ఏ మొహం పెట్టుకొని మళ్ళీ ఎంపీ ఓట్లు అడుగుతున్నారనీ ప్రశ్నించారు. రాష్ట్రంలో పదేళ్ల బిఆర్ఎస్ కుటుంబ పాలకులు ప్రజల సొమ్మును దోచుకుని దాచుకున్నారని తెలంగాణ ప్రజలకు అప్పులే మిగిల్చారనిమండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తాజామాజీ సర్పంచ్ తాడూరి రవీందర్, అత్తిని శారద మండల కమిటి సభ్యులు తాడూరి మల్లేశం, నీల భిక్షపతి, తాడూరి అనిల్ ,తాడూరి రమేష్, తాడూరి భారత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

సచ్చీరులైతే ..ఆరోపణలు నిరాధారమని నిరూపించుకోవాలి

మాజీ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నాయకుల సవాల్

ప్రజలిచ్చిన తీర్పును అపహాస్యం చేయొద్దని సూచన

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని రేగులపల్లి గ్రామ శివారులో అక్రమించిన ప్రభుత్వ భూమిని వెలికితీస్తామని మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చేసిన ఆరోపణలను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సచ్చీరులైతే ప్రభుత్వ అధికార యంత్రాంగానికి సహకరించి నిరాధారమని నిరుపించుకోవాలని మండల కాంగ్రెస్ నాయకులు సవాల్ చేశారు. ఆదివారం మండల కేంద్రలోని కాంగ్రెస్ పార్టీ కార్యలయ అవరణం వద్ద మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన నిందారోపణలను ఖండించారు. ఈ సందర్భంగా జిల్లాధికార ప్రతనిధి పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడారు. పదేళ్ళ ఎమ్మెల్యేగా పనిచేసిన రసమయి బాలకిషన్ ఓటమి పాలవ్వడంతో మతిభ్రమించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేల ఆరోపణలు చేస్తున్నారని.. ప్రజలిచ్చిన తీర్పును గౌరవించకుండా స్వార్థ ప్రయోజనాల కోసం ఆరోపణలు చేయడం మానుకుని తనపై వచ్చిన ఆరోపణలను చిత్తశుద్ధితో నిరాధారమని నిరూపించుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే అధికారంతో అక్రమాలను ప్రశ్నించిన వారిపై నియంతృత్వం ప్రదర్శించి కేసులు నమోదు చేయించిన ఘనత రసమయి బాలకిషన్ దేనని..ప్రజలిచ్చిన అవకాశాన్ని నిబద్ధతతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పరిపాలన సాగిస్తూ అందరికి పూర్తి స్వేచ్ఛను ప్రసాదించిందన్నారు. గత ఎన్నికల సమయంలో ఎన్నికల కమిషన్ అధికారులకు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సమర్పించిన అఫిడవిట్ యందు రేగులపల్లి శివారులో పొందుపర్చిన భూముల వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. నిర్మాణం చేపట్టిన పౌల్ట్రీ ఫాం వద్ద పట్టాభూమితో పాటు కొంత ప్రభుత్వ భూమిని రసమయి అక్రమించుకున్నద వాస్తవం కాదాని ప్రశ్నించారు. ప్రజలిచ్చిన తీర్పును గౌరవిస్తూ అక్రమణకు గురైన ప్రభుత్వ భూములను అధారాలతో వెలికితీస్తామని..ప్రజలిచ్చిన తీర్పుతో పదేళ్ల ప్రజాప్రతినిధిగా పనిచేసిన రసమయి బాలకిషన్ ప్రజాస్వామ్యాన్ని గౌరవించేల వ్యవహరించి అధికారులు తీసుకునే చట్టపరమైన చర్యలకు సహకరించాలని..లేనిపక్షంలో ప్రజలే తగిన నిర్ణయిస్తారన్నారు. తప్పు ఎవరు చేసిన తప్పేనని ప్రతిపక్ష



హెూదాలో ప్రభుత్వం,కాంగ్రెస్ నాయకులకు సహేతుకమైన సూచనలు ఇవ్వాలని సూచించారు.

ధరణి బోగస్సేనా..! :ఒగ్గు దామోదర్

మండల కేంద్రం శివారులోని ప్రభుత్వ భూమిని అక్రమించి రియల్ వ్యాపారం చేస్తున్నానని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆరోపించడం అర్థరహితమైందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ ఖండించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించి అమలు చేసిన ధరణి ద్వార యాజమాన్యపు హక్కు కలిగిన మండల కేంద్రానికి చెందిన బోనగిరి భూ లక్ష్మి వద్ద సర్వే నంబర్ 559 యందు ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూమిని కొనుగోలు చేశానని..రసమయి బాలకిషన్ చేసిన ఆరోపణలు అర్థవంతమైనవైతే బీఆర్ఎస్ ప్రభుత్వం రూపొందించి అమలు చేసిన ధరణి బోగస్సేనని స్పష్టం చేశారు. తనపై చేసిన ఆరోపణలను నిరూపించడానికి అధారాలతో సిద్ధంగా ఉన్నానని దామోదర్ సవాల్ చేశారు.

మీ హయాంలో సక్రమాలు.. మా హయాంలో అక్రమాలా..?

ఎమ్మెల్యేగా వ్యవహరించిన పదేళ్ల కాలంలో తన అనుచరులు చేసిన ఇసుక, మట్టి దందా,భూ కబ్జాలన్ని సక్రమాలు..మా హయాంలో ప్రజా అవసరాల కోసం చేసేటేవన్ని అక్రమాలా?అని యువజన కాంగ్రెస్ మండలధ్యక్షుడు మంకాల ప్రవీన్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ను ప్రశ్నించారు. మండల కేంద్రంలో రజకుల జీవనోపాధైనా సుమారు 1.16 ఎకరాల భూమిని మీ అనుచరుడు కబ్జా చేసి వారి పొట్టాడని అ భూ కబ్జా మీకు అక్రమంగా కనిపించడం లేదాని రసమయి బాలకిషన్ పై ప్రవీన్ అసహనం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని అక్రమాలను అధాథాలతో నిరుపిస్తామని ప్రవీన్ హెచ్చరించారు. నాయకలు పులి సంతోష్,మచ్చ కుమార్,బండిపెల్లి రాజు,బోనగిరి మహేందర్,జెల్లా ప్రభాకర్,రాములు పాల్గొన్నారు.

ఆయుర్వేదానికి ఆదరణ పెరగాలి

ఆయుర్వేద అనువంశిక వైద్య కమ్మరి శ్రీనివాసచారి

నవ తెలంగాణ- దౌల్తాబాద్



ఆయుర్వేదానికి ఆదరణ పెరగాలని ఆయుర్వేద అనువంశిక వైద్య కమ్మరి శ్రీనివాసచారి కోరారు. పారంపర్య వైద్య మహా సంఘం ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కోరుట్లలో నిర్వహించిన ఆయుర్వేద జీవన విజ్ఞాన సదస్సు శిక్షణ వందేళ్ళ రక్షణ శిక్షణ తరగతుల్లో భాగంగా మండల కేంద్రమైన దౌల్తాబాద్ పట్టణానికి చెందిన ఆయుర్వేద అనువంశిక వైద్య కమ్మరి శ్రీనివాసచారిని సన్మానించి, సర్టిఫికెట్ను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ చారి మాట్లాడుతూ అనేక అనారోగ్య సమస్యలను ఆయుర్వేద వనమూలికలతో తగ్గించుకోవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఆయుర్వేదానికి చాలా ప్రాధాన్యత పెరుగుతుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రజలంతా ఇంగ్లీష్ మందుల వాడకాన్ని తగ్గిస్తూ ఆయుర్వేదం వైపు మొగ్గు చూపుతున్నారన్నారు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు అనారోగ్య సమస్యలు తీవ్రతను తట్టుకోలేక ఇంగ్లీష్ మందులు వాడి డబ్బులు పూర్తిగా అయిపోయిన తర్వాత ఆయుర్వేద వైపు రావడం సంతోషకరమన్నారు గ్రామాలలో ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు మీకు అందుబాటులో ఉన్న ఆయుర్వేద డాక్టర్లను లేదా ఆయుర్వేద సలహాదాలను సంప్రదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కొంతమంది ఆర్ఎంపి డాక్టర్లు కార్పొరేట్ వైద్యశాలలు ఇచ్చే కమిషన్లకు ఆశపడి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలకు కూడా శస్త్ర చికిత్స చేయడం బాధాకరమన్నారు నూటికి 99% ఆయుర్వేద మందుల ద్వారా తగ్గిపోవడం ఖాయమన్నారు మీకు తెలియకుండానే మీ వంటింట్లో మీ చుట్టుముట్టు ప్రాంతాల్లోని ఆయుర్వేద మొక్కలు లభిస్తాయని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి మహా సంఘం కన్వీనర్ వైద్య సర్జన రమేష్, డాక్టర్ వాహెద్ అలీ , సత్యనారాయణ, రమణారెడ్డి హనుమండ్లు , సుమలత, రాజు ,తదితరులు అనువంశిక వైద్యులు పాల్గొన్నారు.

మెదక్ గడ్డ బీఆర్ఎస్ అడ్డా

వెంకట్రామిరెడ్డి విజయం ఖాయం

మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-మర్కుక్



మెదక్ గడ్డ బీఆర్ఎస్ పార్టీ అడ్డాఅని,మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి పి. వెంకట్రామిరెడ్డి రెడ్డి గెలుపు ఎప్పుడో ఖాయమైందని,భారీ మెజారిటే లక్ష్యం ముందుకు సాగుతున్నామని మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని దామరకుంట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి,ఎంపిటీసిల ఫోరం మండలాధ్యక్షులు రాజబోయిన కృష్ణ యాదవ్ ల అద్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా గడప గడపకు తిరుగుతూ వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ సిఎం కెసిఆర్ ప్రభుత్వ హయాంలో అనేక అభివద్ధి , సంక్షేమ పథకాలు నేరు లబ్ధిదారులు చేరయన్నారు. మెదక్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో బిజెపి పార్టీకి క్యాడర్ లేదని,అధికార కాంగ్రెస్ పార్టీ అవినీతిలో కూరుకుపోయిందన్నారు. రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి స్వలాభం కోసం ప్రజలను రైతులను పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్, మాజీ సర్పంచులు గాయత్రి బాల నర్సయ్య, లక్కాకుల నరేష్,ఆశోక్,ప్రసన్న సుధాకర్ రెడ్డి, ప్రవీణ్, ఆయా శాఖల మాజీ డైరెక్టర్లు పత్తిబాబు యాదవ్,సంతోష్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ పత్తి అంజనేయులు,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాంమోహన్ రెడ్డి, బి.మహేష్ యాదవ్,మేర కష్ణ, సింగం ప్రభాకర్, ఎల్లయ్య,శ్రీశైలం యాదవ్, సాయికుమార్ గౌడ్, కార్యకర్తలు తదితరులున్నారు.

ప్రశ్నించే సీపీఎంను గెలిపించాలి

సిపిఎం మండల కార్యదర్శి సత్తిరెడ్డి

నవతెలంగాణ - కొమురవెల్లి



ఓట్ల కోసం బిజెపి, కాంగ్రెస్ పార్టీలు దేవుళ్లను వాడుకుంటున్నాయని ఆ పార్టీలను ఓడించి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలనీ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మర్రి ముచ్చాలలో సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ గుడి కట్టామని తమ పార్టీకి ఓట్లు వేయాలని బిజెపి, అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీ దేవుళ్ళ మీద ఒట్టేసి మరోసారి ఓట్లు వేయాలని మోసపూరిత పన్నాగాలు పన్నుతున్నాయని ఇరు పార్టీలకు ప్రజాక్షేత్రంలో బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా వాయిదాలు వేయడం సిగ్గుచేటని, ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయకుండా వాయిదావేయాలని ఎద్దేవా చేశారు. సామాన్య పేద ప్రజల పక్షాన పోరాడే వ్యక్తులనే ఎన్నుకోవాలని సరైన నాయకుని ఎన్నికకు మి ఓటును వినియోగించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జాంగిర్ ను గెలిపించి పార్లమెంటులో ప్రశ్నించే గొంతుకు ప్రాణం పోయాలని పిలుపునిచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, పి బాలరాజు, బి రాంరెడ్డి, అబ్బోజు దుర్గయ్య, బి చంద్రారెడ్డి, ఎం ఎల్లారెడ్డి, బూరుగు సత్తయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ తోనే విద్యార్థులకు మేలు



నవ తెలంగాణ - సిద్దిపేట : కాంగ్రెస్ తోనే విద్యార్థులకు మేలు జరుగుతుందనీ ఎస్ ఎస్ యు ఐ రాష్ట్ర కోఆర్డినేటర్ దాసరి రాజు అన్నారు. ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో సిద్దిపేట నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్లు, నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు, ఉపాధి అవకాశాలు కల్పించిందని అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయాలని కోరారు. మెదక్ పార్లిమెంట్ అభ్యర్థి నీలం మధుని భారీ మెజారిటీ తో గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. టి పి సి సి మెంబర్ దరిపల్లీ చంద్రం, ఓ బి సి సెల్ జిల్లా చైర్మన్ సూర్య వర్మ, ఎస్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి కొండలవాడి సతీష్, నాయకులు బడికోల్ రాకేష్ యాదవ్, పిల్లి మహేష్, పీట్ల అర్జున్, మొగిలి రాకేష్, సాజిద్, రాజు, మహేష్, నరేష్ పాల్గొన్నారు.